ISO 9001 COMPANY Sterling M :9100100959 :9573020870
SRI VENKATESHWARA PUMPS & MOTORS
Authorised Dealers for Sterling Addison
All Type Of Motors Repairing, Lifting & Fitting
SALES & SERVICES
Allwyn 'X' Road, Miyapur, Hyderabad - 500 049.

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4, BESIDE OLD POLICE STATION, CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 266, పేజీలు - 09
శుక్రవారం, జనవరి 5, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## హస్తం గూటికి
# వైఎస్ షర్మిల

**- కాంగ్రెస్‌లో వైఎస్ఆర్టీపీ విలీనం**

**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఖర్గే, రాహుల్**





**హైదరాబాద్/ న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** తెలుగు రాజకీయాల్లో మరో రాజకీయ పార్టీ ప్రస్థానం ముగిసింది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారసురాలిగా రాజకీయాల్లోకి వచ్చిన వైఎస్ షర్మిల తెలంగాణ గడ్డపై సొంతంగా ఏర్పాటు చేసిన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సమక్షంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారు. ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో జరిగిన విలీన కార్యక్రమంలో ఖర్గే, రాహుల్ ఆమెకు కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడిన వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. తన తండ్రి వైఎస్సార్ జీవితమంతా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేశారన్నారు. తాను కూడా నాన్న వైఎస్ అడుగు జాడల్లో నడుస్తున్నానని చెప్పారు. దేశంలో అతిపెద్ద సెక్యూలర్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్ని వర్గాలను కాంగ్రెస్ ఏకం చేసిందని వ్యాఖ్యనించారు. మణిపూర్‌లో 2 వేల చర్చిలు ధ్వంసం చేసిన ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని చెప్పారు. కేంద్రంలో సెక్యూలర్ పార్టీ లేనందునే ఇలాంటి ఘోరం జరిగిందన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడటమే వైఎస్ కల అని దాని కోసం తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ గెలుపు కోసమే నేను తెలంగాణలో పోటీ చేయలేదన్నారు షర్మిల. కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యతలు అప్పగించినా విధేయతో నిర్వర్తిస్తానని అన్నారు.

**- షర్మిలకు ఏపీ బాధ్యతలు అప్పగించే ఛాన్స్**

వైఎస్ షర్మిలకు ఏఐసీసీలో చోటు కల్పించడం లేదా ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్ష బాధ్యతలను కట్టబెట్టే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. అయితే షర్మిలకు ఆంధ్రప్రదేశ్ పీసీసీ పగ్గాలు అప్పగించేందుకు రాహుల్ మొగ్గు చూపుతున్నారని సమాచారం. ఇటీవల ఢిల్లీలో రాష్ట్ర నేతలతో జరిగిన సమావేశంలో ఆయన, మల్లికార్జున ఖర్గే ప్రత్యేకంగా షర్మిల ప్రస్తావన తీసుకొచ్చినట్టు వార్తలు వచ్చాయి. రాష్ట్ర కాంగ్రెస్‌లో షర్మిలకు ప్రాధాన్యం ఉంటుందని రాహుల్ గాంధీ స్పష్టం చేసినట్టు సమాచారం. దీంతో ఆమెకు ఏపీ పగ్గాలు అప్పగించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

**- షర్మిల రాజకీయ ప్రస్థానం**

వైఎస్ మరణం తర్వాత జగన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించగా షర్మిల ఆ పార్టీలో కీలకంగా వ్యవహరించారు. ఉమ్మడి ఏపీలో జగన్ జైలుకు వెళ్లిన సమయంలో పార్టీని భుజాలకెత్తుకొని రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేశారు. 2019లో ఏపీలో వైసీపీ అధికారంలోకి తీసుకురావటం కోసం కష్టపడి పని చేశారు. 2020 వరకు ఆమె వైసీపీలో కొనసాగగా అనుహ్యంగా తెలంగాణ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. తాను తెలంగాణ బిడ్డనే అని రాజన్న రాజ్యం స్థాపనే లక్ష్యమంటూ 2021 జులై 8న వైఎస్సార్ తెలంగాణ పార్టీ పేరుతో కొత్త పార్టీని ప్రకటించారు. అనంతరం తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని తాను పాలేరు నుంచి బరిలోకి దిగుతానని చెప్పారు. అయితే ఎన్నికలకు ముందు అనుహ్యంగా పోటీ నుంచి తప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే ఉద్దేశ్యంతో తమ పార్టీ పోటీ నుంచి తప్పుకుటుంటుందని ప్రకటించారు. ఇదే సమయంలో హస్తం పెద్దలతో టచ్‌లోకి వెళ్లారు. హస్తిన వెళ్లి సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో చర్చలు కూడా జరిపారు. ఆ చర్చల ప్రధాన ఉద్దేశ్యం పార్టీ విలీనం మొదట్లో ఈ విలీన ప్రతిపాదన వార్తలను షర్మిల ఖండిస్తూ వచ్చినప్పటికీ ఆ తర్వాత పరోక్షంగా విలీనానికి ఓకే చెప్పారు. గురువారం అధికారికంగా వైఎస్ఆర్టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసి కాంగ్రెస్ కండువా

6లో ▶

## నేను ఏ తప్పూ చేయలేదు

**- నా అడ్డు తొలగించుకోడానికి బీజేపీ చేస్తున్న కుట్ర ఇది**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ అవుతారన్న ఊహాగానాలు వస్తున్న క్రమంలోనే ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రచారం చేయకుండా తనను అడ్డుకోడానికే బీజేపీ ఈ కుట్ర చేస్తోందని మండి పడ్డారు. తాను ఏ తప్పూ చేయలేదని స్పష్టం చేశారు. ఈడీ ఇచ్చిన సమన్లు లీగల్‌గా చెల్లవని తేల్చి చెప్పారు. ఈ మేరకు ఈడీకి ప్రత్యేకంగా లేఖ రాశారు కేజ్రీవాల్. తనకు సమన్లు పంపడం వెనక ఉద్దేశమేంటో చెప్పాలని ఆ లేఖలో ప్రస్తావించారు. ఈడీ ముందు హాజరు కావాలంటూ పంపిన సమన్లను ఆయన ఖండించారు. హాజరయ్యే ఆలోచనే లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ప్రత్యేకంగా ఓ వీడియో విడుదల చేశారు. లిక్కర్ పాలసీ స్కామ్‌లో భాగంగా విచారణకు రావాలని ఈడీ కేజ్రీవాల్‌కి సమన్లు పంపింది. కేవలం నన్ను అడ్డుకోడానికి బీజేపీ చేస్తున్న కుట్ర ఇది. నేనే తప్పు చేయలేదన్నది నిజం. కానీ బీజేపీ మాత్రం ఏదో జరిగిపోయిందని చెప్పి నన్ను అరెస్ట్ చేయాలని చూస్తోంది. నా నిజాయతీయే నాకున్న ఆస్తి. ఈడీ పంపిన సమన్లు చెల్లవని ఇప్పటికే మా లాయర్లు చెప్పారు. నాపై విచారణ జరిపించాలని కాదు లోక్‌సభ ఎన్నికల ముందు ప్రచారం చేయకుండా కట్టడి చేసేందుకే ఇదంతా చేస్తున్నారని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో విచారణకు హాజరు కావాలని ఇప్పటికే మూడు సార్లు సమన్లు పంపింది ఈడీ. మూడుసార్లూ విచారణకు కేజ్రీవాల్ హాజరు కాలేదు. వాళ్లు పంపిన సమన్లు ఎందుకు చట్టబద్ధం కావో వివరించానని, వాళ్ల దగ్గర ఏ సమాధానమూ లేదని విమర్శించారు. జనవరి 19న

6లో ▶

## జిహెచ్ఎంసికి
# తగ్గిన ఆదాయం

8లో ▶

## తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్లో
# అవినీతి దందా

8లో ▶

## అమిత్‌షాతో
## రేవంత్ రెడ్డి భేటీ

**- విజ్ఞప్తులతో వినతి పత్రం**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి పలువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. కేంద్ర హెూం

6లో ▶

## బీసీలను నిరుపేదలుగా
# మార్చిన జగన్

**- వారికి మళ్లీ పూర్వ వైభవం**




**అమరావతి (ప్రశ్న న్యూస్)** నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలంటే అవకాశం రావాలి.. అలా రాకపోతే ఎవరూ నాయకుడిగా మారలేరని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అన్నారు. వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చేందుకు కృషి చేశానన్నారు. ఆదాయం పెంచే మార్గాలను సూచించానని బాబు

6లో ▶

## కానిస్టేబుల్ అభ్యర్థులకు లైన్ క్లియర్

**- నియామక ప్రక్రియపై గతంలో సింగిల్ బెంచ్ స్టే**
**- తీర్పును పక్కనబెట్టిన ద్విసభ్య ధర్మాసనం**
**- నాలుగు వారాల్లో ప్రకియ పూర్తిచేయాలని ఆదేశం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి మార్గం సుగమం అయ్యింది. గతంలో ఉద్యోగ నియమాకాలపై హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును తాజాగా డివిజన్ బెంచ్ కొట్టివేసింది. దీంతో మొత్తం 16,640 పోస్టుల భర్తీకి ఆటంకం తొలగిపోయింది. కానిస్టేబుల్ పరీక్ష ప్రశ్నాపత్రంలో నాలుగు ప్రశ్నలకు మార్కులు కలపాలని గతంలో సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది. మెయిన్స్ పరీక్ష నుంచి 4 ప్రశ్నలు తొలగించి తిరిగి మూల్యాంకనం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అందరికీ నాలుగు మార్కులు కలిపి ఫలితాలు వెల్లడించాలని ఆదేశించింది.ఆ ప్రశ్నలను తెలుగులోకి అనువాదం చేయకపోవడాన్ని తప్పుబట్టిన సింగిల్ బెంచ్.. మళ్లీ మూల్యాంకనం తరువాతనే నియామక ప్రక్రియ చేపట్టాలని తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్‌కి సూచించింది. దీంతో ఈ తీర్పుపై ఎంపికైన అభ్యర్థులు డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం సింగిల్ బెంచ్ తీర్పును తాజాగా పక్కనబెట్టింది. ప్రశ్నల తప్పిదాలపై నిపుణుల కమిటీ పరిశీలించి తుది నిర్ణయం తీసుకోవాలని

6లో ▶

## కేసీఆర్‌ను పరామర్శించిన
# ఏపీ సీఎం జగన్

**- 45 నిమిషాల పాటు చర్చ.?**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఏపీ సీఎం వైఎస్ జగన్ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నివాసానికి వెళ్లారు. ఉదయం అమరావతి నుంచి బయలుదేరి హైదరాబాద్ చేరుకున్న సీఎం జగన్ నందినగర్ లోని ఇంట్లో ఉంటున్న కేసీఆర్ ను వెళ్లి కలిసారు. సీఎం జగన్ ను కేసీఆర్ తనయుడు కేటీఆర్, ఇతర నేతలు రిసీవ్ చేసుకున్నారు. అనంతరం కేసీఆర్ వద్దకు వెళ్లి సీఎం జగన్ కాసేపు మాట్లాడారు. తుంటి శస్త్ర చికిత్స తర్వాత ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా

6లో ▶

## భాగ్యనగరంలో సొంతింటికి
# పెరిగిన డిమాండ్

**- లగ్జరీ గృహాలకు యమా గిరాకీ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** 2023లో స్థిరాస్తి వ్యాపారం మూడు ఇళ్లు, ఆరు ఫ్లాట్లుగా సాగింది. ముఖ్యంగా, విలాసవంతమైన ఇళ్లను కొనడానికి డబ్బున్న జనం క్యూ కట్టారు. దేశంలోని 8 ప్రధాన నగరాల్లో 2022లో 3,12,666 ఇళ్లు/ఫ్లాట్లు అమ్ముడైతే, 2023లో అవి 5% పెరిగి 3,29,907కు చేరాయి. రూ.కోటి కంటే ఎక్కువ విలువైన గృహాల విక్రయాలు 27% నుంచి 34%కు పెరిగాయి. స్థిరాస్తి కన్సల్టెన్సీ కంపెనీ నైట్ ఫ్రాంక్ ఇండియా, దేశంలోని 8 ప్రధాన నగరాలు ఢిల్లీ-ఎన్సీఆర్, ముంబయి

6లో ▶

## రేవంత్.. నీ ఆదాయంపై
# విచారణకు సిద్ధమా?

**- కాళేశ్వరంపై విచారణ ఏమైందంటూ కిషన్ రెడ్డి సవాల్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డి సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఎంపీ హెూదాలో సీబీఐకి వివరాలు ఇస్తానని రేవంత్ అన్నారని గుర్తు చేశారు.

6లో ▶

## ఆటో డ్రైవర్లను
## రెచ్చగొడుతున్నారు

**- వాళ్లను బలి చేయకండి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ పార్టీ వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ఒక్కసీట్ కూడా గెలవదనే భయంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఒక్క సీట్ కూడా గెలవకపోతే పార్టీ కనుమరుగయ్యే ప్రమాదం ఉంటుందని అన్నారు. అందుకే ఈ రకమైన నీచమైన ఆరోపణలు చేస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గురువారం

6లో ▶

# కళ్లెదుటే వైసీపీకి ఓటమి

## - అందుకే కాపు పెద్దలను రెచ్చగొడుతోంది

**అమరావతి (ప్రశ్న న్యూస్)** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి ఓటమి అనివార్యమని స్పష్టంగా తెలుస్తోందని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం తాము వైసీపీని సాగనంపుతున్నామని సర్వేల ద్వారా వెల్లడిస్తూనే ఉన్నారని అన్నారు. అవినీతి, అస్తవ్యస్త, హింసాత్మక విధానాలతో సాగుతున్న వైసీపీ పాలనను చాలా బలంగా ఎదుర్కొంటున్న పార్టీ జనసేన అని చెప్పారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. “ఎమర్జెన్సీ సమయంలో అప్పటి పాలక పక్షాన్ని నిలువరించి దేశ ప్రయోజనాల కోసం అన్ని పార్టీలు ఏకతాటిపైకి వచ్చాయి. అదే రీతిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదు అని ప్రకటించి నేను మొదలుపెట్టిన ఒక కార్యాచరణ వైసీపీకీ, ఆ పార్టీని నడిపే నాయకుడికీ కంటగింపుగా మారింది. జనసేనకు శాసన వ్యవస్థలో స్థానం లేకపోయినా ప్రజా జీవనంలో బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా నిలిచినందుకే ఎన్నో దాడులు దిగజారిన విమర్శలు చేస్తోంది వైసీపీ. అసభ్యకర దూషణలకి దిగి, వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డా తట్టుకొని నిలబడుతూనే ఉన్నాం. అన్ని సామాజిక వర్గాల్లోనూ నిర్దిష్టమైన శాతం, కాపు సామాజిక వర్గంలో బలమైన శాతం జనసేనకు అండగా ఉండటం వైసీపీ కి జీర్ణం కావడం లేదు. ఈ క్రమంలోనే కులపరమైన అస్త్రాన్ని వైసీపీ ప్రయోగిస్తోంది. అందులో భాగంగా– నేను గౌరవించే కాపు పెద్దలను రెచ్చగొట్టి... పార్టీని బలహీనపరచే దుష్ట ప్రయత్నాలకు ఒడిగడుతోంది. సదరు కాపు పెద్దలు ఆ విధంగా మాట్లాడటానికి వారి కారణాలు వారికి ఉండవచ్చు. వాటిని నేను సహృదయంతో అర్థం చేసుకోగలను. వారి దూషణలను నేను దీవెనలుగా తీసుకొంటాను అని తెలియచేస్తున్నాను.

### ప్రజల ప్రయోజనాల కోసమే అడుగులు

రాష్ట్ర విస్తృత ప్రయోజనాలను కాంక్షిస్తూ నేను తీసుకొనే నిర్ణయాలకు సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. జనసేన ఆవిర్భావం నుంచీ నేటి వరకూ ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయోజనాల కోసమే అడుగులు వేస్తున్నాను అని అందరికీ తెలుసు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల సాధికారతతోపాటు, అగ్ర కులాల్లోని పేదలకు అండగా నిలిచి వారి ఆర్థిక ఉన్నతికి దోహదపడాలన్నదే నా ఉద్దేశం. కులాలను కలిపే ఆలోచనా విధానంతోనే అందరూ ఒక తాటిపైకి రాగలరని విశ్వసిస్తాను. తూర్పు కాపు, మత్స్యకార, శెట్టి బలిజ, గౌడ, కొప్పుల వెలమ, పద్మశాలి, దేవాంగ, విశ్వబ్రాహ్మణ, నాయీబ్రాహ్మణ, రజక, కాళింగ, వడ్డెర లాంటి బీసీ కులాలు, సంఖ్యాబలం లేని ఎంబీసీలు, మాల, మాదిగ, రెల్లి, ఎస్సీ ఉప కులాలు, ఎస్టీ కులాలను కలుపుకొని అడుగులు వేసే సమర్థత కాపులకు ఉంది కాబట్టే పెద్దన్న పాత్ర తీసుకోవాలని కోరాను. అందుకు అనుగుణంగా కాపు యువత, మహిళలు, విజ్ఞులు నడుం బిగించారు. కులాలు, వర్గాల మధ్య ఎన్ని అపోహలు ఉన్నా ప్రజలందరి కనీస అవసరాలు, కనీస ప్రయోజనాలు సాధించుకొనే క్రమంలో అందరూ కలసి నడవాలి.

### కాపులదే కీలక పాత్ర

రాబోయే ఎన్నికల్లో కాపులు కచ్చితంగా నిర్ణయాత్మక, క్రియాశీలక పాత్ర పోషిస్తారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించారు. కాబట్టే కాపులలో అంతర్గత విభేదాలు తీసుకువచ్చే క్రమంలోనే వైసీపీ కుట్రలకు తెర తీసింది. కొందరు కాపు పెద్దలను జనసేనపైకి ప్రయోగిస్తోంది. జనసేనపైనా, నాపైనా సామాజిక మాధ్యమాల్లో విషపు రాతలు రాయించడం, అపోహలు సృష్టించే తప్పుడు వార్తలను కేవలం కాపు సామాజిక వర్గం వారి మొబైల్



ఫోన్లకు మాత్రమే పంపడం లాంటి దుశ్చర్యలకు ఒడిగడుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే అభివృద్ధిలో కాపులు కచ్చితంగా పెద్దన్న పాత్ర పోషించాలని నేను బలంగా విశ్వసిస్తాను.

రాష్ట్రంలో పట్టాలు తప్పిన పాలనను సరిదిద్దే క్రమంలో కాపు సామాజిక వర్గం ఒక గురుతర బాధ్యత వహించబోతుంది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన %--% తెలుగు దేశం పొత్తుకి శ్రీ నరేంద్ర మోదీ ఆశీస్సులు ఉన్నాయి. ఆ ఆశీస్సులతోనే రాష్ట్ర అభివృద్ధి కోసం ఇరు పక్షాలు ఒక విశ్వసనీయ పొత్తుతో అడుగులు వేస్తున్నాయి” అని పవన్ కల్యాణ్ అన్నారు.

---

ప్రజాపాలన దరఖాస్తులను ఆన్ లైన్‌లో

# నమోదు చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** ప్రజా పాలన కార్యక్రమం సందర్భంగా ప్రజలు అందిస్తున్న దరఖాస్తుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. దుబ్బాక నియోజకవర్గం ,చేగుంట మండలం పోలంపల్లి గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ,గజ్వేల్ నియోజకవర్గం పరిధి లోని తూప్రాన్ మునిసిపల్ వార్డ్ 7 వ వార్డ్ ఏర్పాటుచేసిన ప్రజాపాలన కార్యక్రమమాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు. ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న తీరుతెన్నులను, రిజిస్టర్లలో నమోదు చేసిన వివరాలను పరిశీలించారు. ప్రజలకు దరఖాస్తుఫారాలు అందుబాటులో ఉంచారా అని ఆరా తీశారు. దరఖాస్తులు పూరించేందుకు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లు, దరఖాస్తుల స్వీకరిస్తున్న కౌంటర్ల వద్దకు వెళ్లి అధికారులు స్వీకరించిన అప్లికేషన్లను స్వయంగా పరిశీలించారు. దరఖాస్తుదారులకు తప్పనిసరిగా రసీదు అందించాలని, ప్రజలు సమర్పించే అన్ని దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులను వెంటదివెంట రోజువారీగా ఆన్ లైన్ లో వివరాలను నమోదు చేయాలని , దరఖాస్తులను ఆయా మండలాల ఎంపిడిఓ కార్యాలయాలలో భద్రపరచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివరాలను ఆన్ లైన్ లో కంప్యూటరీకరించే సమయంలో తప్పిదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత మండల స్పెషల్ ఆఫీసర్లు, నోడల్ అధికారులు ఈ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. నిర్దేశిత గడువులోపు దరఖాస్తు వివరాల నమోదు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి ఏ ఓ శైలేష్ ,డి ఏం డబ్ల్యు జామ్లానాయక్ , మునిసిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ , చేగుంట తహసీల్దారు గియాస్ ఉన్నీసా బేగం , మునిసిపల్ కమీషనర్ , ప్రతినిధులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు

---

# ఆటో డ్రైవర్ల సమస్యలపై చర్చ



తార్నాక(ప్రశ్న న్యూస్) తార్నాక చౌరస్తాలో ఆటో స్టాండ్ వద్ద ఏఐటిసి రాష్ట్ర కమిటీ సభ్యుడు బెజ్జాల కృష్ణమూర్తి ఏఐటియుసి ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మధుకర్, బాలరాజు శ్రీనివాసు సురేష వెంకటి నరసింహ తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలపై చర్చించి స్పెషల్ డ్రైవ్ పేరుతో హైదరాబాద్ పోలీసులు విపరీతంగా చలన్ లు వేస్తున్నారు, పొల్యూషన్ కు వెయ్యి రూపాయలు ఇన్సూరెన్స్ లేదని 2000 డ్రైవింగ్ లైసెన్ అనే పేరుతోటి ఆటో డ్రైవర్లకు ఇప్పటికే కిరాయి లేక బాధపడుతున్న సమయంలో పోలీసులు పెద్ద ఎత్తున దాడు చేయడం ఈ దాడులను ఎలా ఎదుర్కోవాలనే దానిపై చర్చించడం జరిగిందన్నారు.

---

# నటి పావల శ్యామలకు ‘మనం సైతం’ కాదంబరి కిరణ్ సాయం

- నటుడు కాదంబరి కిరణ్ మరోసారి దాతృత్వం
- అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పావల శ్యామల
- రూ. 25,000 చెక్కును అందించిన కాదంబరి కిరణ్
- దశాబ్దం దాటిన నిర్విరామంగా కొనసాగుతున్న మనంసైతం సేవలు
- చేతనైన సాయం కోసం.. ఎక్కడైనా.. ఎప్పుడైనా.. ఎవరికైనా..మనంసైతం
- ప్రతీ కన్నీటి బొట్టును తుడిచే ధైర్యం..
- ఆపద వస్తే ఆదుకునే నిలువెత్తు రూపం..
- మానవత్వం పరిమళించే కాదంబరి కిరణ్ మరో దాతృత్వం..
- సీనియర్ నటికి సాయం అందించిన కథనం ఇది.



**హైదరాబాద్:** సినీ నటుడు,‘మనం సైతం’ ఫౌండేషన్ నిర్వహకులు కాదంబరి కిరణ్ మరోసారి దాతృత్వం చాటుకున్నాడు. అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నటి పావల శ్యామలకు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నాడు. సీనియర్ నటి పావల శ్యామలకు అనారోగ్య సమస్యలతో పాటు ఆర్థిక సమస్యలు తోడయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న కాదంబరి కిరణ్.. ఆమెకు రూ. 25,000 చెక్కును అందించారు. పావల శ్యామలకు మెరుగైన వైద్యం, కనీస అవసరాలను తీర్చేలా సాయం చేశారు. అవసరార్థులను తెలుసుకొని వారి వద్దకే వెళ్లి సాయం చేయడం కాదంబరి కిరణ్ గొప్పతనం. మీడియా ద్వారా తెలుసుకున్న కాదంబరి కిరణ్ హైదరాబాద్ శివారులోని ఓ వృద్ధాశ్రమంలో ఉంటున్న నటి శ్యామల ను తనంతట తానే వెతుకుంటు వెళ్లి స్వయంగా సాయం చేసి పెద్దమనసు చాటుకున్నారు . ఆయన మానవత్వానికి పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.చేతనైన సాయం కోసం.. ఎక్కడైనా.. ఎప్పుడైనా.. ఎవరికైనా.. ఏ ఆపద వచ్చినా.. మనం సైతం అంటూ కాదంబరి కిరణ్ ముందుకొస్తారు. సినీ పరిశ్రమలో పేద కార్మికులకు, అవసరాల్లో ఉన్న పేదలకు సహాయం చేయడానికి ‘మనం సైతం’(ఓజీనిజీఎ రాజీతిబిష్ట్రజీఎ) అనే ఫౌండేషన్ స్థాపించి దశాబ్దం పైగా నిర్విరామంగా సేవలు కొనసాగించడం విశేషం.

---

కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా

# ఎండీ నజుముద్దీన్ (నజ్జు)



**కోరుట్ల :** కోరుట్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఎండి నజీముద్దీన్ నియామకం చేసినట్లు నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ రావు ఓ ప్రకటనలో తెలిపారు.ఈమేరకు గురువారం పట్టణం లోని జువ్వాడి భవన్ లో జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా నియామక పత్రాలను ఎండి నజుముద్దీన్ కి అందజేశారు. ఈ సందర్భంగా నజీముద్దీన్ (నజ్జు ) మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ నర్సింగరావు, రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు,కోరుట్ల పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు...ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్,మండల అధ్యక్షుడు కొంతం రాజం,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామన్నపేట ఎంపిపిపై అవిశ్వాస తీర్మానం

**యాదాద్రి** యాదాద్రి భువనగిరి జిల్లా నకిరేకల్ నియోజకవర్గం రామన్నపేట మండల ఎంపీపీ జ్యోతి పై అవిశ్వాసం నిర్వహించాలని ఆర్డీవో కి ఎంపీటీసీలు వినతిపత్రం అందజేసారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారని ఎంపీటీసీలు ఆరోపించారు. సిపిఎంకి ముగ్గురు, కాంగ్రెస్ కు ఏడు మొత్తం పదిమంది ఎంపీటీసీలు వున్నారు

# మద్దేపల్లిలో అయోధ్య అక్షింతలు

**నిజామాబాద్** నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండల్ మద్దేపల్లి గ్రామంలో గడప గడపకు అయోధ్య అక్షింతలు శ్రీ రామ జన్మభూమి అక్షింతలు కళాశావితరణ మహోత్సవాన్ని నిర్వహించారు. హనుమాన్ దేవాలయంలో అక్షింతలు పెట్టి హనుమాన్ చాలీసాను పఠించి గడప గడపకు అందించారు.ప్రత్యేక పూజలు చేశి మంగళ హారాతులతో రామ నామం స్మరణతొ ప్రధాన వీధిలో శోభయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ పెద్దలు రవి,సాయి,సందీప్,రాజేశ్వర్, లక్ష్మీకాంత్, రాజు వెంకటేష్,మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరికలు

**హైదరాబాద్ :** ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మంత్రి సీతక్క సమక్షంలో ఆదిలాబాద్ జిల్లా జడ్పీ ఛైర్మన్ రాథోడ్ జనార్ధన్ , డీసీసీబిఛైర్మన్ అడ్డి బోజరెడ్డి కాంగ్రెస్ లో చేరారు. మంత్రి సీతక్క మాట్లాడు తూ అదిలాబాద్ వెనకబడి అభివృద్ధి కి ఆమడ దూరంలో ఉంది. ఆదిలాబాద్ ను ఎంతో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.ప్రజల ఎజెండా నే మన అజెండా.. ప్రజల అభివృద్ధే మన అభివృద్ధి. ప్రజల తో చర్చించి సమస్యలు పరిష్కరించుకుందాం. ఆదిలాబాద్ లో తొందరలోనే మీటింగ్ పెడతా. ఎంపీ ఎన్నికల కసరత్తు పై సమీక్ష నిర్వహించుకుందామని అన్నారు.

# యోగిని, రామమందిరాన్ని పేల్చేస్తాం

## ఇద్దరిని గుర్తించి అరెస్ట్ చేసిన యూపి పోలీసులు

**లక్నో :** ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు బాంబు బెదిరింపులు వచ్చాయి. అయోధ్యలో నిర్మించిన రామ మందిరంతో సహా సీఎంను పేల్చేస్తామంటూ కొందరు బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ మేరకు వారు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. రామమందిరం ప్రాణ ప్రతిష్ఠకు సమయం దగ్గరపడుతున్న సమయంలో ఈ బెదిరింపులు రావడం దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. ఈ బెదిరింపులతో అప్రమత్తమైన యూపీ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ ఆధారంగా నిందితులు ఓం ప్రకాశ్, తాహర్ సింగ్‌గా గుర్తించారు. ఈ మేరకు ఆ ఇద్దర్నీ అరెస్ట్ చేశారు. గోండాకు చెందిన వీరిద్దరూ పారామెడికల్ ఇనిస్టిట్యూట్‌లో పనిచేస్తున్నారని పోలీసులు గుర్తించారు.

---

# గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) తెలంగాణా ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు జనరల్ గురుకుల విద్యాలయాల సంస్థలు 5 వ తరగతి ప్రవేశం పొందేందుకు ప్రభుత్వం ప్రకటన విడుదల చేసి దరఖాస్తు స్వీకరిస్తోందని గురుకుల పాఠశాల కుల్చారం ప్రిన్సిపాల్, %వీ%. జయలక్ష్మి, ఒక ప్రకటన లో తెలిపారు. జనవరి 6 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు . వీటన్నింటిలో 5 వ తరగతి ప్రవేశానికి ఉమ్మడి పరీక్ష నిర్వహిస్తున్నారు. ప్రతిభ, రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేయనున్నారు. ఫిబ్రవరి 11 వ తేదిన ప్రవేశ పరీక్ష జరగనున్నదని తెలిపారు . అర్హతలు: ప్రస్తుతం విద్యా సంవత్సరంలో 4 వ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాసేందుకు అర్హులని తెలిపారు.

# మధ్యాహ్న భోజనం పరిశీలించిన డీఈవో



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** కౌడిపల్లి మండలం రాజిపేట ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి రాధా కిషన్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు సకాలంలో అన్నం పెడుతున్నారా, నాణ్యతతో కూడిన అన్నం పెడుతున్నారా లేదా అన్న విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో 110 మంది విద్యార్థిని విద్యార్థులు చదువుతుండగా కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండడంతో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు మిగతా సబ్జెక్టులు వినలేక పోతున్నారని డిఈఓ కు విన్నవించారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ ఉపాధ్యాయులను పాఠశాలకు నియమిస్తే విద్యార్థులు విద్యను కోల్పోకుండా చదువుకున్న వారు అవుతారని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇలా విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. డీఈవో మాట్లాడుతూ తక్షణమే అవసరమైన ఉపాధ్యాయులను పాఠశాలకు పంపించేలా ఏర్పాటు చేస్తామన్నారు.

# ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

**- శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాల అమలులో భాగంగా తీసుకువచ్చిన ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం నియోజక వర్గంలోని ఆయా దరఖాస్తు కేంద్రాలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలాగా పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జంగంగౌడ్,నీలం లక్ష్మీనారాయణ ముదిరాజ్,కృష్ణ గౌడ్,నందు, విక్రమ్ చారి,కొండల్రెడ్డి,హనుమంత, ఇంరోజ్,మహిళలు లక్ష్మీ,శ్రావణి తదితరులు పాల్గొన్నారు..



# పెళ్లింట విషాదం

**- చెరువులో మునిగి పెళ్లికూతురు అన్నమృతి**



**మెదక్** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధి రావెల్లి గ్రామంలో పెళ్లి శుభకార్యం జరగాల్సిన ఇంట్లో విషాదం చోటుచేసుకుంది. తూప్రాన్ మున్సిపాలిటీ పెద్ద చెరువులో తన తోటి స్నేహితులతో కలిసి సరదాగా స్నానానికి వెళ్లిన వ్యక్తి గల్లంతయ్యాడు తూప్రాన్ మున్సిపాలిటీ పరిధి లోని రావెల్లి గ్రామానికి చెందిన చాకలి తంగేళ్ల లక్ష్మణ్ (22) తన చెల్లెలు పెళ్లి రెండు రోజుల్లో ఉన్నదని తెలుసుకొని హైదరాబాద్ వైన్ షాప్ లో పనిచేస్తున్న ఇతను స్వగ్రామానికి వచ్చాడు అనంతరం తన తోటి మిత్రులతో కలిసి తూప్రాన్ మున్సిపాలిటీ పెద్ద చెరువులో సరదాగా స్నానానికి అని వెళ్లి గల్లంతయ్యాడు విషయం తెలుసుకున్న కుటుంబీకులు బంధువులు చెరువు వద్దకు వచ్చి బోరున విలపిస్తున్నారు. శుభకార్యం జరగాల్సిన ఇంట్లో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకోవడంతో కుటుంబీకులు బంధువులు గ్రామస్తులు బోరుణ వినిపిస్తున్నారు. నీటిలో గల్లంతైన లక్ష్మణ్ తన తోటి స్నేహితులతో కలిసి మద్యం సేవించి చెరువులో దిగినట్లు తన మిత్రులు చెబుతున్నారు. తూప్రాన్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు...

# బద్వేల్‌లో జంట హత్యలు

**కడప** బద్వేలులో పట్టపగలే జంట హత్యలు కలకలం రేపాయి. గాందీనగర్ కు చెందిన ప్రశాంత్ , సాయి కుమార్ పై దుండగులు కత్తులు రాళ్లతో దాడి చేసారు. ఘటనలో ఇద్దరు అక్కడిక్కడే మృతి చెందారు. ఐదు మంది ఆటోలో వచ్చి దాడి చేసి పోయినట్లు పోలీసులు గుర్తించారు. హత్యకు పాల్పడిన వారికి గాయాలు అయ్యాయి. వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఎరికలవీది ఎదురుగా ఘటన జరిగింది. ఉదయం మార్కెట్ యార్డ్ దగ్గర జరిగిన గొడవే హత్యకు కారణమని అనుమానిస్తున్నారు.

# కార్మికుల శ్రమను గుర్తించని ప్రభుత్వాలు కూలడం ఖాయం

**- పదవ రోజు సమ్మెలో కళ్ళకు గంతలతో నిరసన**

**- మున్సిపల్ కార్మికుల సమ్మెకు టీడీపీ సంపూర్ణ మద్దతు**

**- టిడిపి మాజీ ఎమ్మెల్యే కె. విజయమ్మ**



**బద్వేలు** మున్సిపల్ కార్మికులకు జగనన్న ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మె 10రోజులో భాగంగా స్థానిక పురపాలక సంఘ కార్యాలయం వద్ద బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ ఏ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ నల్ల రిబ్బన్లతో కళ్ళకు గంతలు కట్టుకొని తమ నిరసన తెలియజేశారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గం మాజీ శాసన సభ్యురాలు కె.విజయమ్మ, పార్టీ నాయకులు మహబూబ్ బాషా, కె.వి సుబ్బారెడ్డి, శంకర్ రెడ్డి, యానాది రెడ్డి, ఎస్ ఎం భాష,వెంకటయ్య తదితరులు పాల్గొని తమ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు తెలియజేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గం మాజీ శాసన సభ్యురాలు కె.విజయమ్మ గారు మాట్లాడుతూ....రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీలను అమలు చేయాలని గడచిన 10 రోజులుగా మున్సిపల్ కార్మికులు రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె నిర్వహిస్తుంటే ప్రభుత్వం సమ్మె విరమణకు అవసరమైన చర్యలు చేపట్టి కార్మికుల సమస్యలు పరిష్కరించాల్సింది పోయి కార్మికుల సమ్మెను విచ్చిన్నం చేయుటకు గ్రామ, వార్డు సచివాలయ కార్యదర్శులు, మెప్మా ఆర్పీలు, బయట కూలీలతో పారిశుద్ధ్య పనులు చేయించాలనుకోవడం దుర్మార్గమని అధికారంలోకి రాకమునుపు మాట తప్పను మడమ తిప్పను అనే నినాదంతో హామీలు ఇచ్చి నేడు మాట తప్పి మడమ తిప్పడం సిగ్గుచేటని, కార్మికులు చేస్తున్న సమ్మెను విచ్చిన్నం చేయుటకు చేపట్టిన చర్యలను మానుకోవాలని, కార్మికుల శ్రమను గుర్తించని ప్రభుత్వాలు చరిత్రలో మనుగడ సాగించలేదని ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలైన పర్మినెంట్, సమాన పనికి-సమాన వేతనం, ఇంజనీరింగ్ కార్మికులకు నైపుణ్యం గల వేతనాలు, పర్మినెంట్ సిబ్బందికి సిపిఎస్ రద్దు, కోవిడ్ అదనపు కార్మికులకు ఉద్యోగ భద్రత, పట్టణాల విస్తీర్ణం మేరకు సిబ్బంది పెంపు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, నాయకులు జీవి రమణారెడ్డి, ఆదిల్ యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శ్యాం ప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు దియ్యాల హరి, ఉపాధ్యక్షులు దియ్యాల దేవమ్మ, గంటా శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు, కార్యదర్శులు నాగరపు సత్యరాజు, బద్వేల్ ప్రవీణ్ కుమార్, నేలటూరు పాలయ్య, కోశాధికారి కాలువ శివకుమార్ కమిటీ సభ్యులు పద్మిశెట్టి రామయ్య, ఇండ్ల చంద్రశేఖర్, తేళ్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గోపవరం మండలంలోని వివిధ గ్రామాల నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ ధర్నా



**బద్వేలు** గోపవరంలోని పలు గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలు తీవ్ర అవస్థలు పడుతున్నారని జగనన్న కాలనీలో కూడా వీరికి ఇవ్వకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అందుకే గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) గోపవరం మండల సమితి ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ.... ప్రతి గ్రామంలో ఒక్కొక్క ఇంటిలో ఇద్దరు ముగ్గురు కాపురాలు ఉండలేక సొంత ఇల్లు కావాలని అడిగితే కొంతమందికి మాత్రమే జగనన్న కాలనీలలో ఒకటిన్నర సెంటు ఇచ్చారని మిగిలిన వారికి ఇవ్వాలని అనేక తపాలుగా ఆందోళన భూ పోరాటం చేసినప్పటికీ ఆర్డిఓ గారు కూడా గతంలో పేదలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ అది నెరవేరలేదని తక్షణం పి.పి కుంట వద్ద సర్వే నెంబర్ 15 57 నందు ప్రభుత్వ భూమి కలదని అందులో పేదవారికి అందరికీ మూడు సెంట్లు ఇంటి స్థలం చొప్పున ఇవ్వాలని అదేవిధంగా అర్హులైన పేదవారికి మూడు ఎకరాల ప్రభుత్వ బంజరు భూమిని మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు గోపవరం మండలంలో 100 ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ కొంతమంది భూకబ్జాదారులు అధికార పార్టీ నాయకులు కన్నేసి సొమ్ము చేసుకుంటున్నారని ప్రభుత్వ భూములు పరిరక్షించడంలో అధికారులు విఫలం చెందుతున్నారని పేదవాడు మూడు సెంట్లు ఎన్ని స్థలం అడిగితే ఇవ్వడం తమ బాధ్యత కాదునట్లు అధికారులు వివరిస్తున్నారని పేదలే ప్రభుత్వ భూమి ఎక్కడ ఉందో గుర్తించి గుడిసెలు వేసుకుంటే అధికారులు ఆగమేఘాల మీద వచ్చి వాటిని తొలగించడం నాయకులపై అక్రమ కేసులు బనాయించడం పరిపాటిగా మారిందని మండలంలో అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం ఇవ్వకపోతే త్వరలోనే ప్రజలందరినీ ఐక్యం చేసి ఎర్రజెండా నీడలో భూ పోరాటం నిర్వహించి ప్రతి కుటుంబానికి మూడు సెంట్లు స్థలం పంచుతామని ఆయన తెలిపారు ఇప్పటికైనా అధికారులు స్పందించి పేదల పట్ల దయవుంచి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు అనంతరం డిప్యూటీ తాసిల్దార్ మోహన్ రాజు, ఆర్ ఐ అమర్నాథ్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు ఈ ధర్నా కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి (ఆఊఖూ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగే వెంకటరమణ, సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు, మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య, ఏరియా కార్యవర్గ సభ్యులు బాలు పీవీ రమణ, వ్యవసాయ కార్మిక సంఘం గోపవరం మండల నాయకులు షేక్ ఖాదర్ భాష, ఆకా చంద్రశేఖర్, ట్యాంక్ మస్తాన్, మాబూ, పెంచలయ్య డి హెచ్ పి ఎస్ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మునిరత్నం ,రమణ యువజన సంఘం నాయకులు బొడ్డు చిన్న తదితరులు పాల్గొన్నారు

## భారతదేశ తొలి ఉపాధ్యాయురాలు

# సావిత్రిబాయి పూలే

**- వివేకానంద విద్యా విహార్ హై స్కూల్**

**- ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు**



**పాములపాడు** భారత దేశంలోని బాలిక విద్యను ప్రోత్సహించి నేటి వరకు ఎంతో మంది విద్యావంతులుగా మారి ప్రభుత్వ అధికారులు సామాజికవేత్తలు పారిశ్రామికవేత్తలు రాజకీయ ప్రముఖులైన మహిళలు సావిత్రిబాయి పూలే స్థాపించిన విద్యాలయాలే నాంది అని శ్రీ వివేకానంద ఉన్నత పాఠశాల అడ్మినిస్ట్రేటర్ రాయపాటి దేవిక అన్నారు, మండల కేంద్రమైన పాములపాలని వివేకానంద ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె బాలిక విద్య కోసం చేసిన త్యాగాలను విద్యార్థులకు వివరించారు. సామాజిక వేత్త,, సంఘసంస్కర్త ఉద్యమకారుడు అయిన మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణిగా కృష్ణ ఎన్నో సేవా కార్యక్రమాలు చిరస్మరణీయమన్నారు దేశాభివృద్ధి సమావేశాభివృద్ధి జరగాలంటే బాలిక విద్య ఆవశ్యకత ఎంతైనా ఉందని భారతదేశంలోని మొట్టమొదటి పాఠశాలను స్థాపించారు సావిత్రిబాయి పూలే.. ఎన్నో అవమానాలకు ఒడిదుడుకుల ను ఎదుర్కొని బడుగు బలహీన వర్గాల తో పాటు అన్ని సామాజిక వర్గాల బాలికలను చదువు వైపు దృష్టి సారించేలా అదిరాల కృషి చేసిన సావిత్రిబాయి పూలే ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమన్నారు,, భారతీయ తొలి ఉపాధ్యాయులుగా చరిత్రపుటల్లో ఉండిపోయారన్నారు, 1848లో ప్రారంభించిన బాలిక పాఠశాలను బాలిక విద్యాలయాలను స్థాపించడానికి మార్గాన్ని ఏర్పాటు చేశారన్నారు, కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్ గోపాల్ మాట్లాడుతూ బాలిక విద్యను ప్రోత్సహించిన సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించేలా ప్రజల్లో చేతనం తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.. ప్రధానంగా విద్యార్థులు సావిత్రిబాయి పూలే ఆశయాల వైపు పైనించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేంద్ర షాజహాన్ అన్వర్ భాష నారాయణాచారి, హబీబుల్లా, స్రవంతి హిమప్రియ,హసీనా హరిత, స్రవంతి , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# 45ఈనెల 6 వ తేదీన ప్రజాపాలన దరఖాస్తుల చివరి తేది

**- ఈనెల 17 వరకు అభయహస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీ పూర్తి**

**- దరఖాస్తుదారుల నమోదులో ఆధార్ నెంబర్, వైట్ రేషన్ కార్డులు ప్రామాణికం**

**- ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన నిర్వహించబడును**

**- దరఖాస్తు ఇవ్వని వారు, మరోసారి తిరిగి దారఖాస్తులు అందచేయవచ్చు**

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

**హైదరాబాద్ :** ప్రజాపాలనలో భాగంగా స్వీకరించిన అభయహస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీ లను ఈనెల 17 వతేదీ వరకు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజాపాలన నిర్వహణ, దారఖాస్తుల డాటా ఎంట్రీ లపై జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయితీలు, మున్సిపల్ వార్డుల్లో నిర్వహిస్తున్న గ్రామ సభలను ఏవిధమైన ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహిస్తుండడం పట్ల జిల్లా కలెక్టర్లను సి.ఎస్ అభినందించారు.

ఈనెల 6 వ తేదీన ప్రజాపాలన ముగిసిన వెంటనే అందిన దరఖాస్తుల డేటా ఎంట్రీ ప్రక్రియను మండల కేంద్రాల్లో చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. మండల రెవిన్యూ అధికారులు, మండల డెవలప్ మెంట్ అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ డాటా ఎంట్రీ చేపట్టాలని, ప్రజాపాలన కార్యక్రమం సూపర్వైజరీ అధికారిగా ఉన్న జిల్లా స్థాయి అధికారి పర్యవేక్షించాలని తెలిపారు. ఈ డాటా ఎంట్రీ చేపట్టేందుకుగాను జిల్లా స్థాయిలో శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర స్థాయిలో ట్రెయినీ అఫ్ ట్రైనర్ (టిూ ) లకు 4 వ తేదీన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ టిూ లు జిల్లా స్థాయిలో డాటా ఎంట్రీ ఏవిధంగా చేయాలన్న దానిపై 5 వ తేదీన శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఈనెల 5 వ తేదీ నుండి 17 వ తేదీ వరకు అభయహస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీ పూర్తి చేయాలని, ఈ డాటా ఎంట్రీ సందర్బంగా, దరఖాస్తుదారుల వివరాల నమోదులో ఆధార్ నెంబర్, వైట్ రేషన్ కార్డు లను ప్రామాణికంగా తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఇందుకుగాను, జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న డీ.టి.పి ఆపరేటర్ల సేవలను ఉపయోగించుకోవాలని, అవసరమైతే ప్రయివేటు ఆపరేటర్లను హైర్ చేసుకోవాలని సి.ఎస్ సూచించారు. నిన్నటి వరకు దాదాపు 57 లక్షల దారఖాస్తులు అందాయని తెలిపారు. ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినందున, దరఖాస్తు ఇవ్వని వారు, మరోసారి తిరిగి దారఖాస్తులు అందచేయవచ్చని తెలియ చేశారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, జీహెచ్ ఎంసీ కమీషనర్ రోనాల్డ్ రోస్,పంచాయితీ రాజ్ కమీషనర్ హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

# రామ మందిరంతో సహా సీఎంను పేల్చేస్తాం

**- ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్‌కు బాంబు బెదిరింపులు..ఇద్దరి అరెస్ట్**



**లక్నో :** ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కు బాంబు బెదిరింపులు వచ్చాయి. అయోధ్యలో నిర్మించిన రామ మందిరం తో సహా సీఎంను పేల్చేస్తామంటూ కొందరు బెదిరింపులకు పాల్పడ్డారు.

ఈ మేరకు వారు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. రామమందిరం ప్రాణ ప్రతిష్ఠకు సమయం దగ్గరపడుతున్న సమయంలో ఈ బెదిరింపులు రావడం దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది.ఈ బెదిరింపులతో అప్రమత్తమైన యూపీ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ ఆధారంగా నిందితులు ఓం ప్రకాశ్, తాహర్ సింగ్‌గా గుర్తించారు. ఈ మేరకు ఆ ఇద్దర్నీ అరెస్ట్ చేశారు. గోండాకు చెందిన వీరిద్దరూ పారామెడికల్ ఇనిస్టిట్యూట్‌లో పనిచేస్తున్నారని పోలీసులు గుర్తించారు.

## రాబోయే రోజుల్లో జగన్‌కు

# ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలి

**- అంగన్వాడీ హక్కుల సాధన ధర్నలో మద్దతు తెలిపిన మంత్రాలయం తెదేపా సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య, రామిరెడ్డి,రాఘవేంద్ర రెడ్డి**



**కౌతాళం** దాదాపు 23 రోజులు గడుస్తున్నా అంగన్వాడీ టీచర్లు,అయాలు తమ హక్కులు కోసం చేస్తున్న ధర్నాని చూసి ఎలాంటి స్పందన లేకపోవడం ఒక విడ్డూరం మరియు కనీస వాళ్ళ అవసరాలు తీర్చలేని పనికి రాని ముఖ్యమంత్రి ఎంచుకున్నందుకు రాష్ట్ర ప్రజల దురదృష్టకారమని తెదేపా సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య, రామిరెడ్డి,రాఘవేంద్ర రెడ్డి అన్నారు.. రాబోయే రోజుల్లో అంగన్వాడి టీచర్లు కు తమ హక్కులు నెరవేర్చే దిశగా పనిచేస్తామని,మీహక్కుల గురించి మా ఆదిన యకత్వం దృష్టికి తిస్కెళ్తమని,మీరు చేస్తునటువంటి ధర్నాకు మా తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఇప్పటికే మద్దతు తెలిపాయని,మా మంత్రాలయం తెదేపా పార్టీ నుండి మీకు పూర్తి మద్దతుగా గురువారం మీ హక్కుల సాధనలో మేము కూడా పోరాడుతామని తెలియజేశారు. తేదేపా సీనియర్ నాయకులు మరియు సీపీఎం నాయకులు మల్లయ్య ఈ కార్యక్రమములో తేదేపా నాయకులు సుబ్రహ్మణ్యం గనీలకంఠ రెడ్డి,నరసింహమూర్తి స్వామి,తెలుగు యువత సురేష్ నాయుడు, రాహిమన్,రాజేంద్ర నాయుడు,రాకేష్ రెడ్డి,ముకన్న,రమేశ్, జనసెనా నాయకులు రామాంజినేయులు, మబ్బష,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెంలో కొనసాగుతున్న మునిసిపల్ కార్మికుల సమ్మె!

**తాడేపల్లిగూడెం** తమ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా మునిసిపల్ కార్మికులు చేపట్టిన సమ్మెను తాడేపల్లిగూడెంలో గురువారం కొనసాగించారు.అన్ని కార్మికసంఘాలు సమ్మెలోకి దిగడంతో అధికారులు పోటీ కూలీలను రంగంలోకి తెచ్చారు.విషయం తెలిసి సమ్మెలో ఉన్న కార్మికులు పనిచేస్తున్న పోటీ కూలీలను కలిసారు. సమ్మెకు దారి తీసిన పరిస్థితులను వివరించి తమ సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. కార్మికుల విజ్ఞప్తికి స్పందించిన కొందరు కూలీలు వెనక్కి వెళ్ళిపోయారు.ఈ సందర్భంగా కమిషనర్ డా. ఏ. శామ్యూల్ యూనియన్ నాయకులను చర్చలకు పిలిచారు. పట్టణంలో డెంగ్యూ కేసులు ఉన్నాయని అందువల్ల పారిశుద్ధ్య పనులకు ఆటంకం కలిగించవద్దని విజ్ఞప్తి చేశారు.అనంతరం సమ్మె శిబిరం వద్ద జరిగిన సమావేశంలో ఏ.ఐ.టి.యు.సి. ఏరియా కార్యదర్శి ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని దశలవారీగా ఉద్యమాలు చేసిన తర్వాత ఆఖరు ప్రయత్నంగానే సమ్మె నోటీసు ఇచ్చామన్నారు. సంప్రదింపులలో ప్రభుత్వం నుండి ఎలాంటి సానుకూలత వ్యక్తం కాలేదనిఅందుకే ఆరుసంఘాల జే.ఏ.సి. పిలుపు మేరకు తాము సమ్మె ప్రారంభించామని అన్నారు.సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు.మునిసిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు తాడికొండ కనక మహాలక్ష్మి మాట్లాడుతూ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని కోరారు. యూనియన్ కార్యనిర్వహక అధ్యక్షురాలు మండేల్లి జయసుధ మాట్లాడుతూ ఉద్యోగులనే పేరుతో తమకు నవరత్నాలు పథకాలు అమలు చేయలేదని, అయితే ఉద్యోగులుగా గుర్తించి పీఆర్సీ ఇవ్వడం లేదని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు.ఏ.ఐ.టి.యు.సి. రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్, సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు చింతకాయల బాబూరావు సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు.సమస్యలు పరిష్కారం అయ్యేవరకూ సమ్మెను కొనసాగించాలని పిలుపు ఇచ్చారు.కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కే.చంద్రరావు, కోశాధికారి కే. కాటమరాజు, సహాయ కార్యదర్శి అల్లం నరేంద్ర కుమార్ , నాయకులు యు.నాగరాజు, మండేల్లి రామకృష్ణ, రౌతు రాజేష్, ధనాల రవి, కళింగ శ్రీను, బి.శివశంకర్, బొబ్బిలి రామాంజనేయులు , లక్కవరపు శ్రీను, రమణ, బాదంపూడి శంకర్, బైపే సుబ్బారావు, కళింగపట్నం శ్రీనివాస్ , ప్రవీణ్, చేపల సావిత్రి, సత్యవతి, వరలక్ష్మి,కోటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాలభైరవుని జయంతి వేడుకలు...

**- పాల్గొన్న పేరం కుటుంబ సభ్యులు...**



**కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక కొండపై వెలిసి ఉన్న కాలభైరవేశ్వర స్వామి జయంతి వేడుకలను పేరం సోదరులు పేరం సత్యనారాయణ రెడ్డి, పేరంభయపురెడ్డి, పేరం నందకిషోర్ రెడ్డి, పేరం సూర్యనారాయణ రెడ్డి, పేరం నాని , ఇంకా పేరం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కాలభైరేశ్వర స్వామికి ఉదయం నుండే కుంకుమార్చన వడ పూజ ఇంకా అనేక పూజలను నిర్వహించారు . ఆలయానికి వచ్చిన భక్తులకు పేరం సోదరులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తీరం అకిరా నందన్ రెడ్డి, అక్షిత్ నందన్ రెడ్డి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ నిర్మించండి సారూ

**ఏలూరు** ప్రత్తికోళ్ల లంక గ్రామం లో 12 ఏళ్లనాడు బిసి కాలనిలో కమ్యూనిటీ హాలు నిర్మించేందు



కు వేసిన శిలాఫలకం నేటికి ఆరంభ సూరత్వంగానే మిగిలిపోయింది.అప్పటి టి డి పి ప్రభుత్వం అధికారం లో ఉండగా బి సికాలనిలో కమ్యూనిటీ హాలు నిర్మించేందుకు శంఖుస్థాపన చేసి శిలా పలకం నిర్మించారు.అప్పట్లో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ఏ గ్రహణం పట్టిందో గాని ఇప్పటి వరకు అప్పుడు వేసిన శిలా ఫలకం నేటికి గ్రామానికిగుర్తుగా ఒక శిలారాయిగానే మిగిలిపోయింద ని గ్రామస్తులు తెలిపారు. అప్పటి ఎం పి కావూరి సాంబశివరావు ఎం పి ల్యాడ్స్ నుండి 3 లక్షల రూపాయల నిధులుమంజూరు చేశారని రాజకీయ నాయకులు గ్రామం లో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి అట్టహాసంగా హడావుడి చేసి శంఖుస్థాపన చేసి అనాదగా వదిలేసి నేటికి 12 ఏళ్ళు కావస్తున్నా ఇంతవరకు ఎవరూ పట్టించుకోలేదనిప్రత్తి కోళ్ల లంక బి సి కాలనీ ప్రజలు వాపోతున్నారు.ఇప్పటి కైనా సంబంధిత అధికారులు స్పందించి డ్వాక్రా మహిళల సౌకర్యార్థం కమ్యూనిటీ భవనం నిర్మించాలని కోరుతున్నారు 34రేవంత్ పాలనపై ఏపీలో ప్రశంసలు అమరావతి తెలంగాణలో రేవంత్రెడ్డి పరిపాలన బాగుందని.. ఇందుకు ఆయనను అభినందిస్తున్నానని కాంగ్రెస్ సీనియర్ నేత చింతా మోహన్ అన్నారు. రేవంత్రెడ్డిని ఏపీ ఇంఛార్జీని చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని వెల్లడించారు. ఏపీని వైసీపీ నాశనంచేసిందని అయన మండిపడ్డారు.

# అంధుల కోసం బస్సులో సౌండ్ వాయిస్ సిస్టం

**హైదరాబాద్** ఆర్టీసీ బస్సుల్లో అంధుల కోసం సౌండ్ వాయిస్ సిస్టం ఏర్పాటు చేయనున్నామని మంత్రి సితక్క తెలిపారుఅంధుల ఆరాధ్య దైవం, బ్రెయిలి లిపి సృష్టికర్త డా"లూయిస్ బ్రెయిలి 215వ జన్మదిన సందర్భంగా మలక్పేట లోని దివ్యంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యాలయం ఆవరణలో జరిగిన వేడుకలకు మంత్రి సితక్క ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. దివ్యాంగుల అభివృద్ధి,సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని సితక్కఅన్నారు.దివ్యాంగుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి మ్యానిఫెస్టోలో రూపొందించిన విధంగా ఉపాధి.ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. రోబోయో నోటిఫికేషన్ లలో దివ్యంగుల కోటా పెంచే విధంగా కృషిచేస్తామని తెలిపారు ఈ సందర్భంగా అంధులకు లాప్ టాప్ లు, ఫోన్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలోమలక్పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాల, వికలాంగుల శాఖ అధికారులు హాజరు అయ్యారు.

# నర్సాపూర్ మునిసిపల్ చైర్మన్ రాజీనామా

**మెదక్** నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీ యాదవ్ రాజీనామా చేసారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టడంతో తన పదవికి అయన రాజీనామా చేసారు. బీఆర్ఎస్ నుంచి గెలిచి మున్సిపల్ చైర్మన్ అయ్యి అయన బీజేపీలో చేరారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్ నుంచి బీజేపీ తరపున మురళీ యాదవ్ ఎమ్మెల్యేగా పోటీ చేసారు. పార్టీ మారడంతో బీఆర్ఎస్ కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టారు. మొత్తం 15 మంది కౌన్సిలర్లు ఉండగా 9 మంది అవిశ్వాస తీర్మానం పెట్టడంతో పరీక్ష నెగ్గలేనని రాజీనామా చేసారు.

# రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కె.శశాంక

**రంగారెడ్డి** జిల్లా కలెక్టర్ గా కె.శశాంక గురువారం బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నూతన జిల్లా పాలనాధికారికి అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ శశాంక అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. కొత్త కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అధికారులు కలెక్టర్ కు పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు.

# ఘనంగా సావిత్రీ బాయ్ పూలే జయంతి

**హైదరాబాద్** ప్రథమ భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయ్ పూలే 193వ జయంతిని... సావిత్రీ బాయ్ పూలే ఫౌండేషన్ హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. సావిత్రీ బాయ్ జయంతి సందర్భంగా ప్రతిఏటా జనవరి 3న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని బీసీ సంఘాల నాయకులు కోరారు. సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి... మహిళ విద్యాభివృద్ధి, మహిళల హక్కుల కోసం నిరంతరం కృషి చేయడంతో పాటు... సమాజంలో రుగ్మతలు రూపుమపటానికి విశేష కృషి చేసిన తొలితరం మహిళ ఉద్యమకారిణి సావిత్రీ బాయ్ అని కొనియాడారు. అలాగే బీసీలకు రాజ్యాధికారం దక్కాలంటే దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని... దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు.

# స్కూల్ బస్సు కింద పడి చిన్నారి మృతి



**హైదరాబాద్** ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధి హబ్సిగూడలో జాన్సన్ గ్రామర్ స్కూల్ బస్సు టైర్ కిందపడి జెవాలానా (2) అనే చిన్నారి దుర్మరణం పాలయింది. ఓయూ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కేరళకు చెందిన మిథున్ హబ్సిగుడాలోని స్ట్రీట్ నెంబర్ 8 నివాసం ఉంటున్నారు. పెద్దబ్బాయి జాన్సన్ గ్రామర్ స్కూల్లో 1 వ తరగతి చదువుతున్నాడు. కాగా జెవలానా తల్లిదండ్రులు తమ పెద్ద అబ్బాయిని బస్సు ఎక్కించే క్రమంలో ఉండగా, చిన్నమ్మాయి స్కిడ్ అయ్యి బస్సు కింద పడిపోయింది. అది గమనించని బస్సు డ్రైవర్ వెంటనే బస్సును వెనక్కి జరపడంతో అక్కడికక్కడే మృతి చెందింది. దాంతో సమాచారం అందుకున్న ఓయూ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి, సంఘటనకు కారణమైన బస్సు డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఓయూ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# పండుగ వాతావరణంలో వై ఎస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమం

**చిత్తూరు** వై ఎస్సార్ పెన్షన్ కానుక కు సంబంధించి చిత్తూరు జిల్లా స్థాయి కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, విద్యుత్ పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి ముఖ్య అతిధిగా హజరయ్యారు. జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, చిత్తూరు ఎం పి ఎన్. రెడ్డప్ప,జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్,డి ఆర్ ఓ ఎన్.రాజశేఖర్,చిత్తూరు శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు,నగర మేయర్ ఆముద,రాష్ట్ర ఎ పి ఎస్ ఆర్ టి సి వైస్ చైర్మన్ విజయా నంద రెడ్డి,రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ బి.సురేష్,స్త్రీ శిశు సంక్షేమ శాఖ జోనల్ చైర్ పర్సన్ శైలజా రెడ్డి,జెడ్పీ సి ఈ ఓ ప్రభాకర రెడ్డి,డి ఆర్డి ఎ,మెప్మా పిడి లు తులసి,రాధమ్మ, కమిషనర్ అరుణ,డిప్యూటీ మేయర్లు చంద్ర శేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి,మాజీ టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్,సహయ కమిషన్ గోవర్ధన్,కౌన్సిలర్స్,ప్రజా ప్రతినిధులు,పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు..

# శ్రీవారి సేవలో శ్రీకాంత్ కుటుంబం

**తిరుమల** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని నటుడు శ్రీకాంత్ దర్శించు కున్నారు. రాత్రి తిరుమల వెళ్లిన ఆయన ఇవాళ స్వామికి జరిగే నైవేద్యం విరామం సమయంలో ఆలయం లోకి వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీకాంత్ దంపతులకు టిటిడి అధికారులు దగ్గరుండి దర్శనం ఏర్పాట్లు చేశారు.

# పంచాయతీరాజ్ కార్యాలయాన్ని ముట్టడించిన ఫీల్డ్ అసిస్టెంట్లు

**అమరావతి** ఏపీ గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్ ఆధ్వర్యంలో 10 డిమాండ్ల పరిష్కారం కోరుతూ రాష్ట్రం నలుమూలల నుంచి తాడేపల్లి లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం వద్ద ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు తరలివచ్చారు. తమ డిమాండ్లు పరిష్కారం కోసం వినతి పత్రం అందజేసేందుకు వస్తే పోలీసులు కార్యాలయ గేట్లను మూసివేసి తమను దూరంగా తరిమివేశారని ఫీల్డ్ అసిస్టెంట్లు ఆరోపించారు.ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, మండేస్ టార్గెట్ విధానం రద్దుచేసి అందరికీ ఎఫ్.టి.ఈ అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసారు.

ఏపీ గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం . ప్రారంభ ముఖ్య ఉద్దేశం గ్రామీణ పేదరిక నిర్మూలన వలసల నివారణలో భాగంగా గత 17 సంవత్సరాల నుంచి క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.మున్సిపాలిటీల్లో విలీనమైన గ్రామపంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపించాలి . అర్హత అనుభవం కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రమోషన్ ఇవ్వాలి. ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు రోజుకు వేతనం 600 కు పెంచాలని డిమాండ్ చేసారు.తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఏపీ గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు కమిషనర్ కార్యాలయం వద్దకు చేరు కోగా నే పోలీసులు

# సెక్యూరిటీ గార్డుల దాడిలో యువకుడు మృతి

**హైదరాబాద్** సైట్లో మద్యం సేవిస్తున్నారన్న కోపంతో అదే సైట్లో పనిచేస్తున్న యువకుడిపై సెక్యూరిటీ గార్డులు విచక్షణా రహితంగా కొట్టి చంపిన ఘటన బంజారాహిల్స్ పోలీస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం? బీహార్కు చెందిన పంకజ్ కుమార్ (32) అనే యువకుడు నెలరోజుల క్రితం నగరానికి వచ్చి బంజారాహిల్స్ రోడ్ నం. 14లో నిర్మాణంలో ఉన్న రాఘవేంద్ర కన్స్ట్రక్షన్స్ సంస్థ సైట్లో పనిచేస్తున్నాడు. అదే సైట్లో పనిచేస్తున్న అన్న కొడుకు రాజేశ్ పాశ్వాన్ తో పాటు మరి కొంతమంది స్నేహితులతో కలిసి న్యూ ఇయర్ సందర్భంగా ఈనెల 1న సాయంత్రం సైట్లోని తమ షెడ్లో మద్యం సేవిస్తున్నారు.కాసేపటికి అక్కడకు వచ్చిన సెక్యూరిటీ గార్డులు ఆనంద్కుమార్ రాయ్, సంజిత్ తివారీ మద్యం సేవిస్తున్న వారిని దుర్భాషలాడటంతో గొడవ అయింది. ఈ క్రమంలో ఆనంద్కుమార్ రాయ్, సంజిత్ తివారీ తదితరులు కర్రలతో పంకజ్ కుమార్పై విచక్షణా రహితంగా కర్రలతో దాడి చేశారు. అక్కడున్న వారు అడ్డుకునేందుకు యత్నించినా వినకుండా కొట్టి అక్కడినుంచి వెళ్లిపోయారు. కాగా రాత్రంతా తీవ్ర ఇబ్బంది పడిన పంకజ్ కుమార్ మరుసటిరోజు ఉదయం మృతి చెందాడు. ఈ విషయాన్ని గమనించిన రాజేశ్ పాశ్వాన్ తదితరులు అతడిని ఆస్పత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటన బయటకు పొక్కకుండా నిర్మాణ సంస్థ ప్రతినిధులు ప్రయత్నించడంతో కేసు పెట్టేందుకు బాధితులు ముందుకు రాలేదు. ఎట్టకేలకు మంగళవారం రాత్రి ఈ వ్యవహారంపై పోలీసులు సమాచారం అందుకొని నిందితులపై హత్య కేసు నమోదు చేయడంతో పాటు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం తరలించారు.

# ఆధార్ సేవ కేంద్రాల్లో ప్రజల పాట్లు

**ఖానాపూర్** నిర్మల్ జిల్లా, ఖానాపూర్ పట్టణం లోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఆధార్ సేవ కేంద్రంలో నిర్వహకులు జనాల వద్ద అధికంగా చార్జ్ లు వసూలు చేస్తున్నారు.. ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవడానికి జనాలు భారీగా ఆధార్ సెంటర్ వద్ద తిప్పలు పడుతున్నారు.. 4 రోజులుగా ఆధార్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్న పనులు జరుగుతలేవు అటు కాంగ్రెస్ ప్రభుత్వం అభయ హస్తం ఆరు గ్యారంటీలకు ఆధార్ కార్డు తప్పని సరి అని అంటున్నారు అదే ఆసరాగా చేసుకొని ఆధార్ సెంటర్ నిర్వాకులు 100 నుండి 150 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆధార్ సెంటర్ లో మెనూ పట్టికలో సూచించిన విధంగా పిల్లలకు కొత్తగా ఆధార్ కార్డు తీసుకోవాలంటే ఫ్రీగా ఇవ్వాలి ఏమైనా మార్పులు చేర్పులు చేయాలంటే 50 ఛార్జ్ చేయాలి కానీ ఇక్కడ 100 రూపాయలు ఇస్తేనే పనులు అవుతాయి లేకపోతే లేదు అని ఆధార్ నిర్వాకులు చెప్పడంతో ఇదేంటి అని అడిగిన వారికీ మాకు ఆన్లైన్లో ఎక్కువ డబ్బులు కట్ అవుతున్నాయి అని ఆధార్ సెంటర్ నిర్వాకులు చెప్పడంతో చేసేదేమి లేక వాళ్ళు అడిగినన్ని డబ్బులు చెల్లించి ఆధార్ కార్డు అప్డేట్ చేసుకుంటున్నారు ఇలాంటి ఆధార్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు..

# దవలపేట గ్రామంలో నారా భువనేశ్వరి

**శ్రీకాకుళం** నిజం గెలవాలి పర్యటన లో బాగంగా జిసిగడాం మండలం దవలపేట గ్రామానికి నారా భువనేశ్వరి చేరుకున్నారు. టిడిపి పోలిట్ భ్యూరో సభ్యులు కళా వెంకట్రావు,శ్రీకాకుళం మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి తదితరులు ఆమెకు స్వాగతం పలికారు.చంద్రబాబు అరెస్ట్ సమయంలో మనస్థాపంతో మృతి చెందిన కంచరాన అసిరినాయుడు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించి, ఆర్దిక సహాయం చేసారు.

# మాకు ఎలాంటి ఇబ్బంది లేదు

సీఎం జగన్ సోదరి వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంపై వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. షర్మిల నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కానీ, రాజకీయాలకు కానీ ఎలాంటి సంబంధం లేదని అన్నారు. ఎవరు ఏ పార్టీలో చేరినా తమకు వచ్చిన ఇబ్బంది ఏమీ లేదని సుబ్బారెడ్డి అన్నారు. ఏపీ ప్రజలు మరోసారి సీఎం జగన్నే సీఎం అవ్వాలని అనుకుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో జగన్ విజయం సాధిస్తారని అన్నారు. ఎవరు కూటములు కట్టినా తమకు ఏ మాత్రం భయం లేదని అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడారు. షర్మిల వైసీపీలో చేరే అవకాశం లేకే షర్మిల తెలంగాణలో కొత్త పార్టీ పెట్టుకున్నారని అన్నారు. అక్కడ ఉన్న రాజకీయ పరిస్థితులను బట్టి ఆమె కాంగ్రెస్లో తన పార్టీని విలీనం చేయాలని నిర్ణయం తీసుకున్నారని వైవీ సుబ్బారెడ్డి అభిప్రాయపడ్డారు. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరినట్లుగా ఎవరు ఏ పార్టీలో చేరినా.. ఎన్ని పార్టీలు మారినా తమకు వచ్చే ఇబ్బంది ఏమీ లేదని సుబ్బారెడ్డి అన్నారు. జగన్ కాకుండా మరొకరు ఏపీకి ముఖ్యమంత్రి అయితే పేద కుటుంబాలు నష్ట పోతాయని సుబ్బారెడ్డి అన్నారు. అందుకే ప్రజల ఆశీస్సులు తమకే ఉన్నాయని వైవీ సుబ్బారెడ్డి అన్నారు. లోకేశ్ నావ మునిగి పోయిందని అయినా జాకీలు వేసి లేపుతున్నారని ఎద్దేవా చేశారు. అయినా లోకేశ్ పైకి లేవడం లేదని వైవీ సుబ్బారెడ్డి మాట్లాడారు. వైఎస్ఆర్ సీపీలో పార్టీ అధిష్ఠానం గెలుపు కోసం చేస్తున్న మార్పుల గురించి కూడా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడారు. పార్టీ పరంగా కొన్ని నిర్ణయాలు తీసుకుంటున్నామని, అన్ని నియోజకవర్గాల్లో మార్పులు చేస్తున్నామని అన్నారు. ఇది కొంతమందికి నచ్చకపోవచ్చని.. కానీ పార్టీ మాత్రం గెలుపైనే ఫోకస్ చేస్తుందని వైవీ సుబ్బారెడ్డి అన్నారు.

# అమరనాధ్ కంటితడి

విశాఖపట్టణం: అనకాపల్లి నియోజకవర్గాన్ని వదలాల్సి వస్తుందంటూ మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. అనకాపల్లి నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన అమర్నాథ్.. మంత్రి పదవిని చేపట్టారు. అయితే, ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు వైసీపీ అధినేత, సీఎం జగన్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. నియోజకవర్గాల వారీగా సమీక్షలు జరుపుతూనే.. పలు చోట్ల అభ్యర్థులను మార్చుతున్నారు. వైనాట్ 175 టార్గెట్ సీఎం జగన్ పలు నియోజకవర్గాలకు కొత్త ఇంచార్జులను నియమిస్తున్నారు. ఈ క్రమంలో అనకాపల్లికి మలసాల భరత్ను సీఎం జగన్ ఇంచార్జిగా నియమించారు. మంత్రి అమర్నాథ్కు సంబంధించి పార్టీ అధిష్టానం.. ఎలాంటి ప్రకటన చేయలేదు. ఉత్తరాంధ్రకు సంబంధించిన జాబితాలోనూ మంత్రి అమర్నాథ్ పేరును ప్రకటించలేదు.. అంతేకాకుండా.. ఎలాంటి బాధ్యతలను సైతం అప్పగించలేదు.ఈ క్రమంలో సిట్టింగ్ స్థానమైన అనకాపల్లి నియోజకవర్గాన్ని వీడటంపై మంత్రి అమర్నాథ్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. రాజకీయంగా పునర్జన్మను ఇచ్చిన అనకాపల్లి ప్రజలను వదిలి వెళ్ళలేనంటూ కన్నీరు పెట్టుకున్నారు. అనకాపల్లిలో వైసీపీ కొత్త నియోజకవర్గ ఇన్చార్జ్ మలసాల భరత్ కుమార్ పరిచయ సమావేశంలో ఈ ఘటన జరిగింది. రాజకీయ ప్రయాణంలో తనకు సహకరించిన కార్యకర్తలు, నాయకుల రుణం ఎప్పటికైనా తీర్చుకుంటానంటానన్నారు.

# 15 నుంచి రైళ్లు మళ్లింపు

**విజయవాడ :** విజయవాడ రైల్వే డివిజన్లోని పలు రైళ్లు జనవరి 15 నుంచి రద్దు అయ్యాయి. మరికొన్ని పాక్షికంగా రద్దు చేయడంతో కొన్ని రైళ్లను దారి మళ్లించారు. దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్లో నిర్వహణ పనుల నిమిత్తం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. పూర్తిగా రద్దు చేసిన రైళ్లు , పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు, దారి మళ్లించిన రైళ్ల వివరాలు ఇవే..

**పూర్తిగా రద్దు చేసిన రైళ్లు ఇవే..** విజయవాడవిశాఖపట్నం (22702/222701) ట్రైన్ సర్వీసులు జనవరి 19, 20, 22, 23, 24, 26, 27 తేదీల్లో రద్దు గుంటూరు విశాఖపట్నం (17239) ట్రైన్ సర్వీసులు జనవరి 19 నుంచి 28 వరకు రద్దు విశాఖపట్నం?గుంటూరు (17240) ట్రైన్ సర్వీసులు జనవరి 20 నుంచి 29 వరకు రద్దు బిట్రగుంట విజయవాడ (07977/07978) ట్రైన్ సర్వీస ులు జనవరి 19 నుంచి 28 వరకు రద్దు బిట్రగుంట చెన్నై సెంట్రల్ (17237/17238) ట్రైన్ సర్వీసులు జనవరి 22 నుంచి 26 వరకు రద్దు పాక్షికంగా రద్దు చేసిన రైళ్ల వివరాలు మచిలీపట్నం విజయవాడ (07896/07769), నర్సాపూర్?విజయవాడ (07863/07866), మచిలీపట్నం విజయవాడ (07770), విజయవాడ?భీమవరం జంక్షన్ (07283), మచిలీపట్నం విజయవాడ (07870), విజయవాడ నర్సాపూర్ (078661) రైళ్లను రెండు మార్గాల్లో రామవరప్పాడు విజయవాడ మధ్య జనవరి 15 నుంచి 28 వరకు పాక్షికంగా రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు.

**దారి మళ్లించిన రైళ్లు :** జనవరి 15, 22 తేదీల్లో ఎర్నాకుళం పాట్నా (22643) ట్రైన్ను దారి మళ్లించారు.జనవరి 20, 29 తేదీల్లో భావ్నగర్ కాకినాడ టౌన్ (12756) ట్రైన్ను దారి మళ్లించారు.జనవరి 17, 19, 24, 26 తేదీల్లో బెంగళూరు గౌహతి (12509) ట్రైన్ను దారి మళ్లించారు.జనవరి 15, 17, 19, 20, 22, 24, 26, 27 తేదీల్లో ఛత్రపతి శివాజీ టెర్మినస్ భువనేశ్వర్ (11019) ట్రైన్ను దారి మళ్లించారు.జనవరి 15 నుంచి 28 వరకు ధనబాద్?అలెప్పి (13351)ట్రైన్ను దారి మళ్లించారు. జనవరి 18, 25 తేదీల్లో టాటా?యశ్వంత్పూర్ (18111) ట్రైన్ను దారి మళ్లించారు. జనవరి 17, 24 తేదీల్లో జసిదిహ్?తాంబరం (12ు376) ట్రైన్ను దారి మళ్లించారు. జనవరి 15, 22 తేదీల్లో హథియా?ఎర్నాకుళం (22837) ట్రైన్ను దారి మళ్లించారు. జనవరి 15, 24 తేదీల్లో హథియా?బెంగళూరు (18637) ట్రైన్ను దారి మళ్లించారు. జనవరి 20, 27 తేదీలలో హథియా?బెంగళూరు (18637) ట్రైన్ను దారి మళ్లించారు. జనవరి 16, 21, 23, 28 తేదీలలో హథియా?బెంగళూరు (12835) ట్రైన్ను దారి మళ్లించారు.జనవరి 19, 26 తేదీల్లో టాటా?బెంగళూరు (12889) ట్రైన్ను దారి మళ్లించారు. ఈ రైళ్లన్నీ విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, నిడదవోలు మీదుగా మళ్లించినట్లు అధికారులు వివరించారు

# కొనసాగుతున్న అంగన్వాడీ సమ్మె

**విశాఖపట్నం** కనీస వేతనాలు చెల్లించాలంటూ విశా ఖలో అంగన్వాడీ కార్యకర్తలు నిరవధి క సమ్మె కొనసాగిస్తున్నారు. నిన్న చలో కలెక్టరేట్ నిర్వహించిన తమపై పోలీసు లు అక్రమ అరెస్టులకు పాల్పడటం దారుణమంటూఅంగన్వాడీల ఆవేద న వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ ఇవాళ జీవీఎంసీ గాంధీ పార్క్ లో శవాసనాలు వేస్తూ నిరసన తెలిపారు. అంగన్వాడీలు సమ్మె చేపట్టి నేటి 24 రోజులు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వంపట్టించుకోకపోవడమే కాకుండా ఉద్యోగాలకు హాజరుకాని వారిపై తాకాపరమైన చర్యలు తీసు కుంటామని అధికారులు బెదిరింపు లకు పాల్పడటం శోచనీయమని వాపోయారు. ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డిఇచ్చిన హామీలను అమలు చేసే వరకు తాము సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు.

## సిఐడి ముందు హాజరయిన కొలికపూడి శ్రీనివాసరావు

**విజయవాడ** రాంగోపాల్ వర్మ మీద చేసిన వ్యాఖ్యలకు సంబంధించి... సీఐడీ అడిగిన 30 ప్రశ్నలకు రాతపూర్వక సమాధానం ఇచ్చినట్లు... అమరావతి పరిరక్షణ సమితి నేత కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. సినీ దర్శకుడురాంగోపాల్ వర్మతో ఎలాంటి వ్యక్తిగత వైరం లేదని..., కేవలం ప్రతిపక్ష నేతల్ని కించపరుస్తూ అసత్యాలతో తీసిన సినిమాపై చర్చించే క్రమంలో మాత్రమే అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు స్పష్టం చేశారు. మళ్లీ జనవరి 8న విచారణకు రావాలని సీఐడీ అధికారులు పిలిచారని తెలిపారు. హైదరాబాదులోని ఒక ప్రైవేటు ఛానల్లో రాంగోపాల్ వర్మ మీద కొలికపూడి వ్యాఖ్యలు చేస్తే... ఏపీ సీఐడీ నోటీసులు ఇవ్వడం ఏంటని న్యాయవాదిలక్ష్మీనారాయణ ప్రశ్నించారు

# విద్యార్థుల దీక్షా కార్యక్రమం

## – ఏబీవీపీ

**విశాఖపట్నం** ఆంధ్రప్రదేశ్లోని విద్యా రంగం లో నెలకొన్న సమస్యలపై విద్యార్థి సం ఘాలు ఆందోళనకు దిగాయి. పెండిం గ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకా యిలను పూర్తిస్థాయిలో వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థి దీక్ష కార్యక్రమం నిర్వహించారు. విశాఖ నగరంలోని జీవీఎంసీ ఎదురుగా గాంధీ పార్క్ లో దీక్షా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రాష్ట్రవ్యాప్తంగా 30 వేలకు పైగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా జీవో నెంబర్ 77ను రద్దుచేసి ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వాలని కోరారు.

# ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచాలి

- విద్యా పరిశోధన, శిక్షణ సంస్థ లో సంస్కరణలు తేవాలి
- ఉపాధ్యాయులకు విద్యార్థులను అనుసంధానం చేసేలా కార్యక్రమాలు



**హైదరాబాద్** రాష్ట్ర విద్యాశాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం హైదరాబాద్ లోని రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ సంస్థ కార్యాలయం లో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు విద్యా పరిశోధన, శిక్షణ లో సంస్కరణలు తేవాలన్నారు. విద్యా శిక్షణ, పరిశోధన సంస్థ ప్రమాణాలు ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచేలా మంచి శిక్షణ, పరిశోధన కేంద్రంగా అభివృద్ధి చేయాలని అదేశించారు. ఉపాధ్యాయులకు విద్యార్థులను అనుసంధానం చేసేలా కార్యక్రమాలు ఉండాలన్నారు. విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ను విద్యా అవసరాలకు ఉపయోగపడేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం వెల్లడించారు. ూాఇచిఎఆఅ, ఓపెన్ స్కూల్స్, ఖీఏఆ బఇఫ్తనీనీశ్రీ వటబీఇజీబితినీని, గ్రంథాలయ శాఖ, ూఅఇఖీ అధికారులు ఈ సమీక్ష లో పాల్గొన్నారు.సమీక్ష అనంతరం, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ కార్యాలయాన్ని, వివిధ అనుబంధ విభాగాలను క్షేత్ర స్థాయిలో అకస్మిక తనిఖీ నిర్వహించారు. తగు సూచనలు చేశారు. ఆఫీస్ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫైల్స్ ను భద్రపర్చాలని రాష్ట్ర విద్యా శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం అధికారులను ఆదేశించారు.

# బీఆర్ఎస్ నేతకు యువతి యువతి దేహశుద్ది

**సంగారెడ్డి** సంగారెడ్డిలో బిఆర్ఎస్ నేతకు ఒక యువతి చెప్పుతో దేహశుద్ధి చేసింది. ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి.. తన ఫోన్ కు అసభ్యకర మెసేజ్ లు పంపినట్టు ఆరోపించింది. సంగారెడ్డి బిఆర్ఎస్ టిక్కెట్ బిఆర్ఎస్ నేత ఆత్మకూరు నగేష్ ఆశించాడు. అయన గతంలో జాబ్ మేళా నిర్వహించాడు. యువతి ఇంటికి బిఆర్ఎస్ నేత ఆత్మకూరు నగేష్ ని కుటుంబ సభ్యులు పిలిపించారు. అక్కడ ఆ యువతి చెప్పు దెబ్బలతో బిఆర్ఎస్ నేతకి దేహశుద్ధి చేసింది. సదరు వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# రెండు ఎమ్మెల్సీలకు నోటిఫికేషన్లు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల అయ్యింది. ఈ మేరకు ఎన్నికల సంఘం షెడ్యూల్ జారీ చేసింది. జనవరి 29న ఆ రెండు స్థానాలకు పోలింగ్ జరగుంది. ఇటీవల తెలంగాణ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్సీలుగా ఉన్న బీఆర్ఎస్ నేతలు కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. దీంతో తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా లేఖలు సమర్పించారు. దీంతో ఆ రెండు స్థానాలకు ఖాళీ ఏర్పడింది. ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది.

జనవరం 11న నోటిఫికేషన్ విడుదల కానుంది. జనవరి 29న పోలింగ్ జరనుంది. అదే రోజు ఫలితాలను వెల్లడిస్తారు.రాష్ట్ర శాసనమండలిలో ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ కోసం కేంద్ర ఎలక్షన్ కమిషన్ షెడ్యూలు విడుదల చేసింది. ఇందుకోసం జనవరి 11న నోటిఫికేషన్ రిలీజ్ కానుంది. కడియం శ్రీహరి, పాడి కౌశిక్రెడ్డిల రాజీనామాను శాసన మండలి చైర్మన్ ఆమోదించడంతో ఆ రెండు స్థానాలూ ఖాళీగా ఉన్నాయి. వీరిద్దరూ ఎమ్మెల్యే కోటా కిందనే ఎన్నికయ్యారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం జనవరి 29న పోలింగ్ నిర్వహించి అదే రోజున ఫలితాలను వెల్లడించనున్నారు. వాస్తవానికి వారిద్దరి పదవీకాలం 2027 నవంబరు 30 వరకూ ఉంది. కానీ రాజీనామా చేయడంతో ఇప్పుడు ఉప ఎన్నిక అనివార్యమైంది. కొత్తగా ఎమ్మెల్సీలు ఎన్నికైనా అప్పటి వరకే కొనసాగనున్నారు.నోటిఫికేషన్ వెలువడడంతోనే నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభం కానుంది. జనవరి 18వ తేదీ వరకు నామినేషన్లను దాఖలు చేసుకునే అవకాశముంది. జనవరి 22న నామినేషన్లను ఉపసంహరించుకోడానికి తుది గడువు. జనవరి 29న పోలింగ్ నిర్వహిస్తారు.

నోటిఫికేషన్ విడుదలః జనవరి 11, 2024
నామినేషన్ల ప్రక్రియ ప్రారంభంః జనవరి 11, 2024
నామినేషన్ల దాఖలుకు తుది గడువుః జనవరి 18, 2024
స్క్రూటినీ ప్రక్రియః జనవరి 19, 2024
నామినేషన్ల ఉపసంహరణకు గడువుః జనవరి 22, 2024
పోలింగ్ తేదీ : జనవరి 29, 2024
పోలింగ్ సమయం : ఉ. 9.00 గం. నుంచి సా. 4.00 గం. వరకు
ఫలితాలుః జనవరి 29, 2024 పోలింగ్ అనంతరం.

## మరోసారి వైకాపాను ఆశీర్వదించాలి

**పిఠాపురం** అడుగడుగునా ఆర్థిక అవసరాలకు ఎవరిదగ్గరా చేయి చాచనవసరం లేకుండా తమకు ఈ ప్రభుత్వం ఉందని ధైర్యంగా చెప్పుకునే భరోసాను రాష్ట్ర ప్రజలకు కల్పించిన ఏకైక ప్రభుత్వం వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని,ఈ ప్రభుత్వంలో జరిగిన మంచిని గుర్తించి,మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే ఏర్పడేలా ప్రజలు ఆశీర్వదించాలని కాకినాడ ఎంపీ,వైసీపీ పిఠాపురం ఇన్చార్జ్ వంగా గీతావిశ్వనాథ్,పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు ప్రజలకు పిలుపునిచ్చారు.పిఠాపురం మహారాజాకోటలోగల వైసీపీ కార్యాలయం ఆవరణలో పిఠాపురం మున్సిపల్ ఛైర్ పర్సన్ గండేపల్లి సూర్యావతీరామారావు అధ్యక్షతన జరిగిన వైఎస్సార్ పింఛన్ కానుకలో నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఎంపీ వంగా గీత,ఎమ్మెల్యే పెండెం దొరబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు..ముందుగా ఈ కార్యక్రమానికి హాజరైన లబ్ధిదారులనుద్దేశించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సందేశాన్ని మున్సిపల్ కమిషనర్ టీ.కృష్ణవేణి చదివి వినిపించగా.,పలువురు కౌన్సిలర్లు,నాయకులు ప్రసంగించారు.అలాగే.,కాకినాడ ఎంపీ వంగా గీత,పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు లబ్ధిదారులనుద్దేశించి మాట్లాడారు..అనంతరం ఎంపీ గీత,ఎమ్మెల్యే దొరబాబు చేతులమీదుగా లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు..

## అమినాబాద్‌లో మత్స్యకారుల కార్యాక్రమం పాల్గోన్న కేంద్ర మంత్రి రూపాల

**కాకినాడ :** మత్స్యకారుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో సాగర్ పరిక్రమ కార్యక్రమంలో భాగంగా మత్స్యకార గ్రామాలను పర్యటిస్తున్నట్లు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాలా అన్నారు. భారత ప్రభుత్వ మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల మంత్రిత్వ శాఖ నేతృత్వంలో నిర్వహిస్తున్న సాగర్ పరిక్రమ ఫేజ్ –ౘ, 2024 కార్యక్రమలో భాగంగా కాకినాడ జిల్లాలో పర్యటిస్తున్న కేంద్ర మంత్రుల బృందం గురువారం ఉప్పాడ అమినాబాద్ వద్ద మత్స్యకారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి, కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ సహాయ మంత్రి డా.ఎల్.మురుగన్, కేంద్ర జాయింట్ సెక్రెటరీ నీతూ ప్రసాద్, రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ మంత్రి, కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి డా.సీదిరి అప్పలరాజు, కాకినాడ పార్లమెంటు సభ్యులు వంగా గీత, శాసన మండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ, పిఠాపురం శాసనసభ్యులు పెండెం దొరబాబు ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా పాల్గొని మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డు (కేసీసీ) లను, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద లబ్ధి పొందిన పిఠాపురం మండలం, ఇరవాడ గ్రామానికి చెందిన బోయి కృష్ణకు వాహనం తాళాలను అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా మాట్లాడుతూ సాగర్ పరిక్రమ కార్యక్రమంలో అనేక మంది మత్స్యకారులతో మమేకం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామస్థాయి నుంచి కేంద్ర స్థాయి వరకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సాగర్ పరిక్రమ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం మంచి ఉత్సాహాన్ని ఇస్తుందని, నిన్నటి నుంచి యానాం, కాకినాడ ఫిషింగ్ హార్బర్, నేడు ఉప్పాడ, అమ్మినాబాద్ వద్ద నిర్మితమవుతున్న నూతన హార్బర్ ను స్వయంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో మత్స్యకారుల పరిస్థితులను స్వయంగా తెలుసుకునేందుకు అవకాశం కలిగిందని మంత్రి తెలిపారు. అమినాబాద్ వద్ద నిర్మితమవుతున్న ఫిషింగ్ హార్బర్ పనులు త్వరితగతిన పూర్తి అందుబాటులోకి తీసుకొచ్చేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. కాకినాడ తీర ప్రాంత మత్స్యకారుల జీవనస్థితిగతులను మెరుగుపరచడంతో పాటు కాకినాడ సెజ్ సమస్యలు, మత్స్యకారులు ఇంకా తన దృష్టికి తీసుకువచ్చిన అనేక అంశాలను వెంటనే భారత ప్రభుత్వం దృష్టికి వెళ్లి పరిష్కారానికి తన వంతు బాధ్యతగా కృషి చేయడం జరుగుతుందని కేంద్ర మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ సుదీర్ఘ తీర ప్రాంతంతో అపార మత్స్య సంపద కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో మత్స్య రంగం అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఉప్పాడ అమినాబాద్ వద్ద రూ. 360 కోట్ల నిధులతో నూతనంగా చేపట్టిన ఫిషింగ్ హార్బర్ పనులు దాదాపు పూర్తయ్యాయని మరో నాలుగు ఐదు నెలల్లో మిగిలిన నిర్మాణ పనులను కూడా పూర్తి చేసుకుని మత్స్యకారులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి తెలిపారు. సాగర్ పరిక్రమ పదో దశలో భాగంగా నెల్లూరు నుంచి ఉప్పాడ వరకు కేంద్రమంత్రుల బృందానికి మత్స్యకార సోదరులు తెలియజేసిన ప్రతి విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రధానంగా కాకినాడ నుంచి ఉప్పాడ వరకు ఉన్న తీర ప్రాంతం కోతకు గురవుతుందని ఈ అంశాన్ని గౌరవ దేశ ప్రధాని నరేంద్ర మోదీ దృష్టి తీసుకువెళ్ళి పరిష్కార మార్గం చూపాలని మంత్రి సీదిరి అప్పలరాజు తెలిపారు.ఈ సంధర్భంగా కాకినాడ ఎంపీ వంగా గీత మాట్లాడుతూ మత్స్యకారుల భద్రతకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోతకు గురవుతున్న తీర ప్రాంత గ్రామాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె తెలిపారు. ఈ అంశానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సమర్పించిన నివేదికను క్షుణ్ణంగా అధ్యయనం చేసి తీర ప్రాంతం కోతకు గురికాకుండా చర్యలు చేపట్టాలన్నారు. సాగర్ పరిక్రమ కార్యక్రమంలో భాగంగా మత్స్యకారులకు అందజేసిన కేసీసీ కార్డుల ద్వారా మత్స్యకారులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క మత్స్యకారుడు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కృషి చేయాలని ఎంపీ వంగా గీత తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మేరుగు పద్మలత, యూ.కొత్తపల్లి జెడ్పీటీసీ సభ్యులు తులసీ కుమార్, జిల్లా మత్స్య శాఖ జేడీ పీవీ.సత్యనారాయణ, విజయవాడ మెరైన్ జేడీ డా. వి. వెంకట్రావు, ఎల్డీఎం సీహెచ్ఎస్వీ ప్రసాద్, మత్స్య శాఖ ఏడీ కె. కరుణాకర్, శ్రావణి కుమారి, ఎఫ్డీవోలు జీ. గోపి, ఆర్. నూకరాజు, వీ. అనురాధ, రామకృష్ణ ఇతర అధికారులు, మత్స్యకారుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థిని ఆత్మహత్య

**చిత్తూరు** తల్లిదండ్రులు తమ పిల్లలకు కష్టం తెలియకుండా చదివిస్తారు. కానీ విద్యార్థులు చిన్న చిన్న విషయాలకు మనస్తాపానికి గురై ఆత్యహత్యలు చేసుకుంటున్నారు.ఇలాంటి ఘటనే చిత్తూరు జిల్లా పలమనేరులో చోటుచేసుకుంది. మహిళా పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్లో ఓ విద్యార్థిని ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.శ్రీరంగరాజపురం మండలానికి చెందిన రసజ్ఞ పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతోంది.తోటి విద్యార్థులు కళాశాలకు వెళ్లగా హాస్టల్ గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన సిబ్బంది హుటాహుటిన పలమనేరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే రసజ్ఞ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.ఘటన స్థలానికి చేరుకున్న డీఎస్పీ సుధాకర్ రెడ్డి పరిస్థితిని సమీక్షించారు. పాలిటెక్నిక్ కళాశాలలో రసజ్ఞ అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందన్న సమాచారంతో ఘటనా ప్రాంతానికి చేరుకుని విచారణ చేపట్టామని సీఐ చంద్రశేఖర్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించామన్నారు. దర్యాప్తు చేసి పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

## ఇంటింటికీ అయోధ్య రామ మందిరం అక్షింతల పంపిణీ



**కోరుట్ల :** కోరుట్ల మున్సిపల్ పరిధి లోని 3వ వార్డు మాదాపూర్ కాలనీలో పట్టణ బిజేపీ శక్తి కేంద్ర ఇంచార్జీ ముల్క ఆంజనేయులు అధ్వర్యంలో అయోధ్య శ్రీరాములవారి అక్షింతలు స్థానిక హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అక్షింతల కలిశాను వార్డులో ఊరేగింపుగా నిర్వహిస్తూ, భక్తులకు ఇంటింటికి స్వామివారి అక్షింతలు, స్వామివారి చిత్రపటాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బిజేపీ పట్టణ అధ్యక్షుడు బింగి వెంకటేష్ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన అయోధ్య రామ మందిరం స్వామివారి అక్షింతలను భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరు స్వీకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజేపీ పార్టీ జిల్లా సహాయ వ్యవస్థ ప్రముక్,శ్రీ గట్ల శివకుమార్, బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షుడు చిరుమళ్ళ ధనుంజయ్,బూత్ అధ్యక్షుడు, తోట దుర్గ ప్రసాద్, చింతకింది గోపాల్, గడ్డం రాజ శేఖర్,నారవేని అశోక్,దామ శ్రవణ్, కాలనీ మహిళలు ,శ్రీరామ భక్తులు పాల్గొన్నారు.

## ఆలోచనలు అంకురించి నవ కల్పనకు బాటలు వేయాలి



**తాడేపల్లిగూడెం** కళాశాల స్థాయిలోనే సరికొత్త ఆలోచనలు అంకురించి నవ కల్పనకు బాటలు వేయాలని ఏపీ నిట్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ అసోసియేట్ డీన్ డాక్టర్ వుద్దంటి సందీప్ సూచించారు. ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రమోద్ పడోలే ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి ఆదేశాలమేరకు ఏలూరులోని ఎన్.ఆర్.ఐ జూనియర్ కళాశాలకు చెందిన 130 మంది విద్యార్థులు గురువారం నిట్ ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సందీప్ మాట్లాడుతూ కష్టపడి చదివిన వారికి తగిన గుర్తింపు, ప్రతిఫలం తప్పనిసరిగా లభిస్తుందని చెప్పారు. భారత దేశ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో మరింతగా పెంచాల్సిన బాధ్యత యువతరానిదేనని, లక్ష్య సాధనకు ఓ ప్రణాళిక ప్రకారం ముందుకుసాగి గెలుపు తలుపులు తట్టాలని సూచించారు. సైన్స్, సాంకేతికత, ఇంజనీరింగ్, గణితం వంటి స్టెమ్ కోర్సులపై దృష్టిసారించాలన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే కోడింగ్ నేర్చుకుంటే సృజనాత్మక తార్కికశక్తి, కంప్యూటర్ నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. కృత్రిమ మేధస్సు, మిషన్ లెర్నింగ్, ఇంటర్నెట్ అఫ్ థింగ్స్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, రోబోటిక్స్ బిగ్ డేటా ఎనాలిటిక్స్ , క్వాంటం కంప్యూటింగ్, 3ట ప్రింటింగ్ లను నవయుగ వైతాళిక సాంకేతికతలగా పరిగణిస్తారని తెలిపారు. ఈ నూతన సాంకేతికతలపై ఎవరైతే లోతైన అవగాహనను పెంచుకుని పట్టు సాధిస్తారో వారు ఉన్నత శిఖరాలను చేరుకుంటారని, విద్యార్థులు ఆ దిశగా కృషి చేయాలని వివరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో నిట్ ఆచార్యులు డాక్టర్ పి.శంకర్, ఎన్.ఆర్.ఐ కళాశాల అధ్యాపకులు మురళి కృష్ణ, శైలు, మానస, రామాంజనేయులు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలి



**తుగ్గలి** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం అంగన్వాడీ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్లు అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. గురువారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలో తుగ్గలి తహసిల్దార్ రవి కు,ఎంపీడీవో సావిత్రి కు అంగన్వాడి వర్కర్స్ వినతి పత్రాన్ని అందజేసి తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలియజేశారు.గత 24 రోజుల నుండి అంగన్వాడీలు సమ్మె బాటలో ఉన్న కూడా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు తెలియజేశారు.పెరిగిన నిత్యవసర ధరలు, తదితర ఖర్చులతో కుటుంబ పోషణ భారం అవుతుందని వారు తెలియజేశారు.కావున అధికారులందరూ అంగన్వాడీల సమ్మెకు సహకరించి అంగన్వాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు,ఆయా లు తదితరులు పాల్గొన్నారు

## అన్న ప్రసాద పథకానికి విరాళం



**శ్రీశైలం** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ పథకానికి బి. పవన్ కుమార్, శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ వారు విరాళం రూ.1,00,116/-లనువిరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని అన్నప్రసాద వితరణ పర్యవేక్షకులు సి. మధుసూదన్‌రెడ్డికి అందజేయడం జరిగింది. అనంతరం దాతలకు స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డు ప్రసాదాలు జ్ఞాపిక అందజేయడం జరిగింది.

## దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు

**శ్రీశైలం** లోకకల్యాణం కోసం శ్రీశైల దేవస్థానం గురువారం రోజు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది.ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మవిష్ణుమహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికీ ఎంతో దగ్గర సంబంధం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే. ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయ స్వామివారు కలియుగంలో గోదావరి తీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్యాన్ని వ్రతాన్ని ఆచరించినట్లుగా, గురుచరిత్రలో చెప్పబడింది.కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది.నృసింహసరస్వతి వారు తన అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తన శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ

## అంగన్వాడీల సమస్యలను జగనన్న ప్రభుత్వం

- వినలేదు.. మాట్లాడలేదు.. చూడలేదు
- అంబేద్కర్ విగ్రహం ఎదుట అంగన్వాడీల నిరసన



**చాగలమర్రి** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడిగా మంచి పరిపాలన తెస్తాడని, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాడని నమ్మిన మాకు అన్యాయం చేశాడని అంగన్వాడీలు ఆవేదన వ్యక్తం చేశారు. చాగలమర్రి మండల కేంద్రంలో అంగన్వాడీల ఆందోళనలు గురువారం 24వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ ఎన్నికల ముందు నేను ఉన్నాను,నేను విన్నాను, నేను చూశాను అని చెప్పి ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని జాప్యం చేస్తున్నారన్నారు. రాజన్న రాజ్యంలో తమకు ఈ దుస్థితి వచ్చిందంటూ నిరసనగా దీక్ష శిబిరం ఎదుట నడి రోడ్డు పై అంగన్వాడీలు బైఠాయించి చెవులు, మూతి, కళ్ళను మూసుకొని నిరసన చేశారు. ఇటువంటి వ్యక్తికి అధికారం అప్పగించడం నిజంగా మేము చేసిన తప్పే అంటూ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ( ఏఐటీయూసీ ) అనుబంధ సంస్థ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జల్లా చంద్రకళ, మండల నాయకురాలు వహీదా, సిఐటియు అనుబంధ సంస్థ నాయకురాలు సంజీవమ్మ, నాగమణి, సిపిఎం నాయకుడు హమాలి యూనియన్ అధ్యక్షుడు గుత్తి నరసింహుడు, వివిధ గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు, అంగన్వాడి సహాయకులు పాల్గొన్నారు.

## గత తొమ్మిదే ళ్లుగా అణచి వేతలు,అక్రమకేసులతో వేదించారు

- ఒక ఫోన్ కాల్ చేసుకోలేని పరిస్థితి లో ఉద్యోగం చేసాం
- ఉప ముఖ్య మంత్రి బట్టి వికరమార్కకు కి తెలంగాణా ఉద్యోగ సంఘాల నేతల మొర



**హైదరాబాద్ :** తెలంగాణ గెజిటెడ్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం,తెలంగాణా మునిసిపల్ ఉద్యోగుల సంఘం సంయుక్త ఆద్వర్యం లో గురువారం సచివాలయం లో ఉప ముఖ్య మంత్రి మల్లు బట్టి విక్రమార్కను గెజిటెడ్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అద్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు,పరమేశ్వర్ రెడ్డి, మునిసిపల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అద్యక్షులు ఎల్.తాజ్ మోహన్ రెడ్డి లు కలిసి కొత్త ప్రభుత్వానికి అభినందనలు మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ గెజిటెడ్ ఉద్యోగులు ,తెలంగాణా మునిసిపల్ ఉద్యోగులు తొమ్మిది సంవత్సరాలుగా ఎదురుకొంటున్న సమస్యలు, అణచి వేతళ్ళు, అక్రమకేసుల బనాయింపు, గత ప్రభుత్వం ఉద్యోగుల పట్ల అవలంబించిన వైఖరి మొదలగు అంశాలపై ఉప ముఖ్య మంత్రి కి వినతి పత్రం సమర్పించారు.తెలంగాణ ఉద్యమం సమయంలోనే తమ అసోసియేషన్ కు చెందిన వివిధ గ్రేడ్లలోని గెజిటెడ్ ఉద్యోగులం ఉద్యమం లో పాల్గొన్న విశయాన్ని వారు వివరించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం లో గత తొమ్మిదే ళ్లుగా తీవ్ర అణచివేతకు గురయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పాటు అయ్యాక కూడా పలు క్రిమినల్ కేసులు పెట్టారని,గత ప్రభుత్వం హయాంలో ఒక ఫోన్ కాల్ చేసుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేసారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన జరిగిన అవకతవక లపై జ్యూడిషియల్ ఎంక్వయిరీ జరిపించాలని విజ్ఞప్తి చేసారు. అప్పటి వరకు ఆఫీస్ బేరర్లుగా ఉన్న వారి ఆదేశాలు అమలుపరచొద్దని, నూతన ప్రభుత్వానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ తరపున సంపూర్ణ సహకారం ఉంటుందని ఆయన తెలిపారు. ఇకనుంచి ఉద్యమం సమయంలో ఉద్యోగ సంఘాలు, జేఏసీలు ఎలా ఉండేవో అలాంటి వాటినే మళ్ళీ తయారు చేస్తామన్నారు.

## ప్రభుత్వం అందించే బాలామృతంను అడ్డుకున్న అంగన్వాడీలు

**తుగ్గలి** రాష్ట ప్రభుత్వం ప్రతి నెల గర్భిణీలకు,బాలింతలకు ఇచ్చే పౌష్టికాహార బాలామృతం



సరుకులను గురువారం రోజున మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు ఆధ్వర్యంలో అంగన్వాడీలు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ ప్రస్తుతం అంగన్వాడీలు తమ సమస్యలను పరిష్కరించాలని ఆందోళన చేస్తున్నారని సమస్య పరిస్కారం అయ్యే వరకు అడ్డుకోవడం జరుగుతుంది అన్నారు.గత 24 రోజుల నుండి అంగన్వాడి వర్కర్లు సమ్మెలో ఉన్న ప్రభుత్వం స్పందించడం లేదని ఆయన తెలియజేశారు.బలవంతంగా అంగన్వాడీ లో పంపిణి చేస్తే ఊరుకోమన్నారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# హస్తం గూటికి వైఎస్ షర్మిల

కప్పుకున్నారు. తెలంగాణలో అధికారం తర్వాత కాంగ్రెస్ పార్టీ పక్క రాష్ట్రమైన ఏపీపై ఫోకస్ పెట్టింది. ఈ నేపథ్యంలో ఆమె ఏపీ పీసీసీ బాధ్యతలు అప్పగిస్తారనే ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.

# నేను ఏ తప్పూ చేయలేదు

రాజ్యసభ ఎన్నికలు జరగనున్నాయని, ఆ తరవాత 26న గణతంత్ర వేడుకలకు హాజరవ్వాల్సి ఉందని వివరించారు. కేజ్రీవాల్ ఇచ్చిన సమాధానాన్ని తాము పరిశీలిస్తున్నామని నాలుగోసారీ సమన్లు జారీ చేసే యోచనలో ఉన్నామని ఈడీ స్పష్టం చేసింది. అయితే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అరవింద్ కేజ్రీవాల్ మూడు రోజుల పాటు గుజరాత్‌లో పర్యటించనున్నారు. అక్కడ పలు సమావేశాలకు హాజరవ్వడంతో పాటు బహిరంగ సభల్లోనూ పాల్గొననున్నారు. 'కేజ్రీవాల్ ఇంట్లో ఈడీ సోదాలు జరపనున్నట్లు మాకు సమాచారం అందుతోంది. బహుశా ఆయన్ను అరెస్ట్ చేయొచ్చు' అంటూ ఆప్ కీలక నేత అతిశీ సోషల్ మీడియా 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఆప్ జాతీయ అధికార ప్రతినిధి సౌరభ్ భరద్వాజ్ సైతం ఇదే విషయాన్ని వెల్లడించారు. కేజ్రీవాల్ ఇంట్లో ఈడీ సోదాలు జరుగుతాయని విశ్వసనీయ వర్గాల సమాచారం ఉందని 'డైలాగ్ అండ్ డెవలప్‌మెంట్ కమిషన్ ఆఫ్ దిల్లీ' ఛైర్‌పర్సన్ జాస్మిన్ షా పేర్కొన్నారు.

# కానిస్టేబుల్ అభ్యర్థులకు లైన్ క్లియర్

ఆదేశించింది. నాలుగు వారాల్లోగా నియామక ప్రక్రియను పూర్తిచేయాలని ధర్మాసనం స్పష్టం చేసింది.సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం నిర్వహించిన రాత పరీక్షల్లో ఇచ్చిన ప్రశ్నలను తెలుగులోకి అనువాదం చేయకపోవడంతో తాము నష్టపోయామని పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను తెలంగాణ రాష్ట్ర పోలీసు నియామక మండలి అక్టోబరు 4న విడుదల చేసింది. మొత్తం 16,604 పోస్టులకు గాను 15,750 మంది ఎంపికైనట్లు టీఎస్ఎల్‌పీఆర్‌బీ వెల్లడించింది. ఎంపికైనవారిలో 12,866 మంది పురుషులు, 2,884 మంది మహిళలు ఉన్నారు. అలాగే కోర్టు కేసుల దృష్ట్యా పలు పోస్టులకు ఫలితాలు విడుదల చేయలేదని పేర్కొంది. పీటీవోలోని 100 డ్రైవర్ పోస్టులు, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖలోని 225 పోస్టులకు ఫలితాలు కోర్టు కేసుల కారణంగా విడుదల చేయలేదు.

# ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారు

మంత్రి శ్రీధర్ బాబు విలేకరుల సమావేశం నిర్వహించారు. "ఏడో తేదీన ప్రభుత్వం ఏర్పడింది. సీఎం డిప్యూటీ సీఎం, మంత్రులు ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశాం. మీరు 2018 లో ప్రభుత్వం ఏర్పడిన 36 రోజుల తర్వాత రాష్ట్ర శాసనసభ సమావేశాలు పెట్టారు. ప్రజలు తీర్పు ఇచ్చిన తర్వాత, నెల గడిచిన తర్వాత కార్యకలాపాలు మొదలయ్యాయి. అప్పటి వరకూ ముఖ్యమంత్రి మాత్రమే పదవిలో ఉన్న విషయం గుర్తుంచుకోవాలి. సుమారు రెండు నెలల తర్వాత మంత్రి వర్గం ఏర్పాటు చేశారు. ఇది బాధ్యత రాహిత్యం కాదా? ప్రజలు ఇచ్చిన తీర్పును అపహస్యం చేశారు కాబట్టే మొన్నటి ఎన్నికల్లో మిమ్మల్ని ఇంటికి పంపారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన 48 గంటల్లో ఇచ్చిన హామీల అమలు మేం మొదలు పెట్టాము. హామీల్లో రెండు ప్రధానమైన హామీలు మహిళా సోదరీమణుల కోసం ఫ్రీ బస్ సర్వీస్ సేవలు ప్రారంభించాం. ఇప్పటి వరకు 6 కోట్ల మంది మహిళలు సేవలు వినియోగించుకున్నారు. రాష్ట్రంలో ప్రతి మహిళ స్వేచ్ఛగా తన సొంత బస్ లాగా భావిస్తూ సేవలు వినియోగించుకుంటున్నారు. పదేళ్ల నుంచి ప్రజారోగ్యం గాలికి వదిలేసిన పార్టీ, ప్రభుత్వం బీఆర్ఎస్ కాదా? కాంగ్రెస్ వచ్చిన వెంటనే రాజీవ్ ఆరోగ్యశ్రీ పది లక్షలకు పెంచి అమలు చేస్తున్నాము. ఇది ప్రతి పేద కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చింది. ప్రజలు ఓటమి రుచి చూపించినా ఇంకా అదే అహంకార రీతిలో బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ విడుదల చేసిన ఒక బుక్ లెట్ వ్యవహారాన్ని కాంగ్రెస్ ఖండిస్తోంది. వాళ్లు తెలంగాణను 3,500 రోజులు పాలించారు. కాంగ్రెస్ వచ్చి 35 రోజులు కూడా కాలేదు అప్పుడే అక్కసు వెళ్లగక్కుతున్నారు. ఓర్వలేక నియంతృత్వ దోరణి ప్రదర్శిస్తున్నారు. మానిఫెస్టో పట్ల కుట్ర పూరితంగా, కక్ష పూరితంగా వ్యవరిస్తున్నారు.

### ఎందుకు ఇంత గగ్గోలు.. ఎందుకింత తొందరపాటు..

ప్రజలకి ఇచ్చిన వాగ్దానాలను ఒకటి తర్వాత ఒకటి పూర్తి చేస్తూ వస్తున్నాము. మీ దగ్గర మంచి సూచనలు ఉంటే మాకు ఇవ్వండి మేము స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాం. మా ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా చెప్పారు ప్రతిపక్షం సూచనలు బాగుంటే స్వీకరిస్తాను అని. పదేళ్లుగా రాష్ట్రాన్ని పాలించి అప్పుల పాలు చేసి.. ఇప్పుడు మేం వచ్చిన 30 రోజులకే ఇంత అహంకారంగా వ్యవహరించడం ప్రజలు గమనిస్తున్నారు. బీఆర్ఎస్ భవన్ లో ఉండి ప్రెస్ మీట్ పెట్టడం కాదు ఒక్కసారి గ్రామంలోకి వెళ్లి అక్కచెల్లెళ్ళని అడగండి వాళ్ళు ఎంత సంతోషంగా ఉన్నారో. ప్రజా పాలన ఎలా ఉందో ఉంటుందో కళ్ళారా చూస్తూనే ఉన్నారు కాదా. ప్రజా దర్బార్ పెట్టి వేలాది మంది వచ్చి విజ్ఞప్తులు చేస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో ఒక్కసారైనా మీరు ప్రజలను కలిశారా వాళ్ల గోస విన్నారా? లేదు అందుకే మీ అహంకార పూరిత పాలనకు చరమగీతం పాడారు. అయినా ఇంకా మారకుండా అర్థం లేని ఆరోపణ చేస్తున్నారు. కేంద్రం విభజన హామీల్లో ఏ ఒక్కదానిలో అయినా పోరాటం చేశారా? బయ్యారం ఉక్కు, ప్రాజెక్టులకు జాతీయ హోదా, ట్రైబల్ యూనివర్సిటీ, ఏ ఒక్కదాని పైనా మీరు ఉద్యమించిన దాఖలాలు లేవు. ముందు పార్టీని చక్కదిద్దుకోవాలి అంతేగానీ అధికారం దూరమయ్యిందనే అక్కసుతో ఆరోపణ చేయడం అధికార దుర్గగా కనిపిస్తోంది. కొంతమంది ఆటో డ్రైవర్ లను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకొనే ప్రయత్నం చేస్తున్నారు. అంటే బీఆర్ఎస్ కి మహిళలకు ఉచిత బస్ సౌకర్యం వద్దు అని భావిస్తున్నారా? ఓపెన్ చెప్పాలి అంతేగాని రాజకీయాల కోసం ఆటో డ్రైవర్స్ ను బలి చెయ్యొద్దు. వారికి న్యాయం చేసే కార్యాచరణ రూపొందిస్తున్నాం" అని శ్రీధర్ బాబు మాట్లాడారు.

# రేవంత్.. నీ ఆదాయంపై విచారణకు సిద్ధమా?

ప్రస్తుతం సీఎం హోదాలో కాళేశ్వరంపై ఎందుకు మౌనంగా ఉన్నారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాళేశ్వరం అవినీతి విషయంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కాంగ్రెస్ రక్షిస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్‌కు తాను కాదు, కాంగ్రెస్ పార్టీనే బినామీ అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు తనపై వ్యక్తిగత దూషణలు చేస్తున్నారని ఆవేదన చెందారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రస్థానం ఎలా మొదలైందో ప్రజలకు తెలుసునని కిషన్ రెడ్డి అన్నారు. సీఎం ఆదాయం, తన ఆదాయంపై విచారణకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు కిషన్ రెడ్డి. కాళేశ్వరంలో బీజేపీకు వాటా ఉందని కాంగ్రెస్ ఆరోపిస్తోందని, వాటిని నిరూపించాలని కాంగ్రెస్ నేతలను డిమాండ్ చేశారు. లంకెబిందెలు కోసమే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారా? అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే చెత్తబుట్టలో వేసినట్లేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. కాగా, బుధవారం జరిగిన టీపీసీసీ సమావేశం సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీజేపీపైనా విమర్శలు గుప్పించారు రేవంత్. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి ఆదాయం తగ్గినట్లు ఉందని.. అందుకే కాళేశ్వరంపై సీబీఐ ఎంక్వయిరీ కోరుతున్నారని ఎద్దేవా చేశారు. అనాడు తాను స్వయంగా సీబీఐ ఎంక్వయిరీ కోరినప్పుడు ఏం చేశారని ప్రశ్నించారు. దొంగను గజదొంగకు పట్టించాలని కిషన్ రెడ్డి అడుగుతున్నారన్నారు. కాళేశ్వరం అవినీతిపై తాము జ్యుడీషియల్ విచారణ చేసి తీరుతామని స్పష్టం చేశారు రేవంత్ రెడ్డి. బీజేపీ, బీఆర్ఎస్ తోడు దొంగలు, ఇద్దరూ కలిసే కాళేశ్వరం పేరుతో దోచుకున్నారని ఆరోపించారు.

# బీసీలను నిరుపేదలుగా మార్చిన జగన్

గుర్తు చేశారు. ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన 'జయహో బీసీ' సదస్సులో ఆయన మాట్లాడారు. జయహో బీసీ కోసం 40 రోజుల ప్రణాళిక రూపొందించామని, పేదల ఆర్థికంగా చితికిపోయే పరిస్థితి వచ్చిందని చంద్రబాబు అన్నారు. జయహో బీసీ లక్ష్యాలను లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల్లో క్షేత్ర స్థాయికి తీసుకెళ్లేలా టీడీపీ ప్రణాళిక ఉంటుందని చంద్రబాబు తెలిపారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆదరణ కార్యక్రమంతో బీసీలను ఆదుకున్నామని చంద్రబాబు అన్నారు. 90 శాతం సబ్సిడీతో లబ్ధిదారులకు పరికరాలు అందజేశామని తెలిపారు. 125 కులాలకు ఆర్థికసాయం చేసిన పార్టీ టీడీపీ అన్నారు. కార్పొరేషన్ల ద్వారా రూ.3,500 కోట్లు ఖర్చు చేశామన్నారు. రూ.75 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పిన జగన్ నాలుగేళ్లలో బీసీలకు ఒక్క రూపాయి అయినా జగన్ ఇచ్చారా? అని బాబు ప్రశ్నించారు. కార్పొరేషన్లు పెట్టి నిధులు లేకపోతే లాభమేంటి? ఆయన ప్రశ్నించారు. రూ.వందల కోట్ల విలువ చేసే పరికరాలను వైసీపీ ప్రభుత్వం గోదాముల్లో ఉంచేసిందన్నారు. వాటిని తుప్పు పట్టేలా మార్చారు తప్ప పేదలకు ఇవ్వలేదని బాబు విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం రాగానే 34 శాతం ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించారని చంద్రబాబు తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను రద్దు చేశారన్నారు. కనీసం బీసీ భవనాలను కూడా పూర్తిచేయలేకపోయారన్నారు. మూడు రాజధానులు కాదు రాష్ట్రానికి అమరావతి ఒకటే రాజధాని దాన్ని పూర్తి చేసి తీరుతామని బాబు అన్నారు. బీసీలకు ఏం చేశారని వైసీపీ నేతలు సాధికార యాత్ర చేపడుతున్నారని చంద్రబాబు నిలదీశారు. ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగితేనే నిజమైన అభివృద్ధి అని చంద్రబాబు చెప్పారు. టీడీపీ హయాంలో బీసీలకు జరిగిన మంచి వైసీపీ పాలనలో బీసీలు ఏం కోల్పోయారన్న విషయాలను సదస్సు ద్వారా టీడీపీ తెలియజేస్తోందని తెలిపారు. గతంలో బీసీ చెంతకు వచ్చే ధైర్యం చేయకూడదనే బీసీ రక్షణ చట్టం పెట్టామని తెలిపారు.టీడీపీ పాలనలో బీసీలకు ఎంత మేలు జరిగిందో, వైసీపీ పాలనలో బీసీలు ఏం కోల్పోయారో జయహో బీసీ సదస్సు ద్వారా తెలియజేస్తున్నామని చెప్పారు. జయహో బీసీ కోసం 40 రోజుల కార్యాచరణ రూపొందించామని జయహో బీసీ లక్ష్యాలను పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయికి తీసుకువెళ్లేలా ప్రణాళిక రచించామని చంద్రబాబు వివరించారు.

# కేసీఆర్‌ను పరామర్శించిన ఏపీ సీఎం జగన్

తీస్తున్నారు. గత నెలలో తెలంగాణ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇంట్లో జారి పడిన కేసీఆర్ తుంటికి డాక్టర్లు శస్త్రచికిత్స నిర్వహించారు. అనంతరం కొద్దిరోజులు విశ్రాంతి తీసుకుని ఆస్పత్రి నుంచి ఇంటికి చేరుకున్న కేసీఆర్ ఇంకా విశ్రాంతిలోనే ఉన్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ ఇంటికి వెళ్లిన సీఎం జగన్ ను ఆయన బెడ్ మీద నుంచే పలకరించారు. కేసీఆర్ పక్కనే కుర్చీలో కూర్చునే జగన్ ఆయనతో మాట్లాడారు. శస్త్రచికిత్స తర్వాత ఆరోగ్య పరిస్థితితో పాటు నడక, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు పలుమార్లు సీఎం జగన్ ఆయన్ను వెళ్లి కలిశారు. అయితే ఉన్నంట్లుండి ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రాజెక్టుల వివాదాలు తలెత్తడంతో ఇద్దరూ కలుసుకోవడం మానేశారు. అయితే ఏదైనా సందర్భం వచ్చినప్పుడు మాత్రం కలిసేవారు. కానీ తెలంగాణ ఎన్నికల్లో ఓటమి తర్వాత జగన్, కేసీఆర్ ఇద్దరూ కలవరం ఇదే తొలిసారి. దీంతో కేసీఆర్ ఆరోగ్యంతో పాటు ఇతర రాజకీయ అంశాలపైనా వీరిద్దరూ మాట్లాడుకున్నట్లు తెలుస్తోంది. భేటీ ముగిసిన తర్వాత సీఎం జగన్ లోటస్ పాండ్‌కు వెళ్లారు. షెడ్యూల్ ప్రకారం ఆయన నేరుగా ఎయిర్ పోర్టుకు వెళ్లాల్సి ఉంది. కానీ లోటస్ పాండ్ ఇంటికి వెళ్లారు. అక్కడ జగన్ తల్లి విజయమ్మ ఉండటంతో ఆమెతో చర్చలు జరిపేందుకు వెళ్లారు. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంలో జగన్ విజయమ్మతో భేటీకి హైదరాబాద్ రావడం ఆసక్తికరంగా మారింది.

# లూయిస్ బ్రెయిలీని ఆదర్శంగా తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



**జగిత్యాల** లూయిస్ బ్రెయిలీని ఆదర్శంగా తీసుకోని ఆ దిశగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. గురువారం
లూయిస్ బ్రెయిలీ 215 వ జన్మదిన వేడుకను ఐడీవోసీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా పాల్గొని ఆమే మాట్లాడుతూ బ్రెయిలీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోని దివ్యాంగులు ఆ దిశగా లక్ష్యాన్ని ఎంచుకొని ముందడుగు వేయాలని అన్నారు. నిరాశ నిస్పృహలకు లోను కాకుండా దివ్యాంగులు సకలాంగుల మాదిరిగానే లక్ష్యాన్ని ఎంచుకొని అకుంటిత దీక్షతో ఆ దిశవైపు పయనించాలని అన్నారు. దివ్యాంగులకు చట్టరిత్యా సంక్రమించవలసిన సౌకర్యాలన్నీ పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల యువతకు పలు రంగాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్న దృష్ట్యా ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైకల్యాన్ని సామర్థ్యంగా మార్చుకొని ఉన్నత స్థానాలను పొందాలని సూచించారు. జిల్లాలో సదరం క్యాంపులు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటూ అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. చట్ట ప్రకారం రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ప్రతిభ ఆధారంగా లబ్దిపొందాలని ఆకాంక్షించారు. బ్రెయిలీ లిపి ద్వారా అంధులకు లబ్ది చేకూరిందని అన్నారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి, బ్రెయిలీ విగ్రహ స్థాపనకు మున్సిపల్ అధికారులతో చర్చించి చర్యలు చేపడతామని సూచనప్రాయంగా తెలిపారు.ఆనంతరంఅదనపు కలెక్టర్ బి.ఎస్. లత మాట్లాడుతూ జనవరి 4 ను నాణ్యమైన దినంగా పాట రూపంలో వ్యక్తపరచడం అభినందనీయమని అన్నారు. ఆరు చుక్కలతో బ్రెయిలీ లిపిని రూపొందించడం అకుంటిత దీక్ష పరిజ్ఞానంతో తయారు చేయడం జగిగిందని అన్నారు. భవిష్యత్ తరాల వారికీ ఉపయోగపడే వాటిని రూపొందించడానికి నాంది పలకాలని అన్నారు. చిరు ప్రాయంలోనే మహోన్నత వ్యక్తిగా లూయిస్ బ్రెయిలీ ఎదిగాడని అన్నారు. ఆనాటి ఆయన కష్టంతోనే ఈనాటి బ్రెయిలీ లిపి ఆస్వాదిస్తున్నామని అన్నారు. క్రమ శిక్షణ, పట్టుదల, భవిష్యత్ తరాల వారికీ మార్గదర్శకులుగా నిలవాలని అన్నారు.ఆనంతరం ఈ సందర్భంగా పలువురు అంధుల సంఘ నాయకులు మాట్లాడుతూ యావత్ ప్రపంచానికి బ్రెయిలీ మార్గదర్శకులు అయ్యారని, 1809 జనవరి 4 ఆయన జన్మదినాన్ని పుణ్య దినంగా అభివర్ణించారు.అంతకుముందు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లూయిస్ జన్మదినాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కేక్ కట్ చేశారు. కార్యక్రమం అనంతరం పలువురు అంధులను శాలువా, మెమెంటోలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, పలువురు సంఘ నాయకులు, అంధులు, పోషకులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సీఎం జగన్‌ను కలిసిన జడ్పీ ఛైర్ పర్సన్ వసంత

**జగిత్యాల** ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో పరామర్శించేందుకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు,బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే లు, జెడ్పీటీసీ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా జగిత్యాల జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత -సురేష్ ఆయన కు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు..

# తెలంగాణలో ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నిక కోసం షెడ్యూల్ విడుదల

### - ఈ నెల 11న ఎన్నికల నోటిఫికేషన్ జారీ.. నామినేషన్ల స్వీకరణ

### - 29న ఎన్నికల పోలింగ్ .. ఫిబ్రవరి 1న ఫలితాలు

**న్యూ ఢిల్లీ :** తెలంగాణలోని రెండు ఖాళీగా ఉన్న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నిక కోసం కేంద్ర ఎన్నికల సంఘం గురువారం షెడ్యూల్‌ను ప్రకటించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డి శాసనసభ ఎన్నికల్లో గెలుపొందడంతో ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల కమిషన్ ఉప ఎన్నికకు షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నెల 11న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు తెలిపింది.అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలుకానున్నది. 18వ తేదీతో నామినేషన్ల గడువు ముగియనున్నది. 19న నామినేషన్ల పరిశీలన, 22 వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఉంటుంది. 29న ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది. ఫిబ్రవరి 1న ఫలితాలను ప్రకటించనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. తెలంగాణలోని రెండు స్థానాలతో పాటు యూపీలోని ఒక ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన భువనేశ్వరి



**పాలకొండ** పాలకొండ నియోజకవర్గం, భామిని మండలం, బిల్లమడ గ్రామంలో బర్రి విశ్వనాథం కుటుంబాన్ని నారా భువనేశ్వరి పరామర్శించారు. విశ్వనాథం(57) చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో మరణించారు. వారి కుటుంబాన్ని నారా భువనేశ్వరి పరామర్శించి, వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థిక సాయం చేశారు. పార్టీ ఎల్ల వేళలా విశ్వనాథం కుటుంబానికి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

# అమిత్‌షాతో రేవంత్ రెడ్డి భేటీ

మంత్రి అమిత్ షా తో భేటీ అయిన సీఎం రాష్ట్రానికి ఐపీఎస్ అధికారుల కేటాయింపును పెంచాలని విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను సీఎంతో పాటు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి కలిశారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు కు జాతీయ హోదా ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. జిల్లాల విభజన, వివిధ శాఖల పర్యవేక్షణ నిమిత్తం రాష్ట్రానికి అదనంగా 29 అదనపు ఐపీఎస్ పోస్టులు కేటాయించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తికి కేంద్ర మంత్రి అమిత్ షా సానుకూలంగా స్పందించారు. 2024లో కొత్తగా వచ్చే ఐపీఎస్ బ్యాచ్ నుంచి తెలంగాణకు అధికారులను అదనంగా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను రేవంత్‌రెడ్డి ఢిల్లీ నార్త్‌బ్లాక్‌లోని ఆయన కార్యాలయంలో గురువారం సాయంత్రం కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి చెందిన పలు అంశాలను అమిత్ షా దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. రాష్ట్ర పునర్విభజన చట్టం తొమ్మిదో షెడ్యూల్‌లో పేర్కొన్న సంస్థల విభజనను పూర్తి చేయాలని, పదో షెడ్యూల్ పరిధిలోని సంస్థల వివాదాన్ని పరిష్కరించాలని, న్యూఢిల్లీలోని ఉమ్మడి రాష్ట్ర భవన్ విభజనను సాఫీగా పూర్తి చేయాలని, చట్టంలో ఎక్కడా పేర్కొనకుండా ఉన్న సంస్థలను ఆంధ్రప్రదేశ్ క్లెయిమ్ చేసుకోవడం విషయంపై దృష్టిసారించాలని కేంద్ర హోం శాఖ మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో బలోపేతానికి రూ.88 కోట్లు, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో బలోపేతానికి రూ.90 కోట్లు అదనంగా కేటాయించాలని కేంద్ర హోం శాఖ మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్, హైకోర్టు భవనం, లోకాయుక్త, ఎస్‌హెచ్‌ఆర్సీ వంటి భవనాలను ఆంధ్రప్రదేశ్ వినియోగించుకున్నందున ఆ రాష్ట్రం నుంచి వడ్డీతో కలిపి మొత్తం రూ.408 కోట్లు ఇప్పించాలని కేంద్ర హోం శాఖ మంత్రిని ముఖ్యమంత్రి కోరారు.

### హైదరాబాద్ మెట్రో రెండో దశ సవరించిన ప్రతిపాదనలు ఆమోదించండి

హైదరాబాద్ మెట్రో రెండో దశ సవరించిన ప్రతిపాదనలు ఆమోదించాలని కేంద్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజప్తి చేశారు. కేంద్ర మంత్రిని గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ మెట్రో రెండో దశను (బీహెచ్ఈఎల్–లక్డీకాపూల్, నాగోల్–ఎల్‌బీ నగర్, 26 కి.మీ, రూ.9,100 కోట్ల అంచనా వ్యయం), (విమానాశ్రయం మెట్రో కారిడార్– రాయదుర్గం నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు 32 కి.మీ, రూ.6,250 కోట్ల అంచనా వ్యయం) సవరించాల్సి ఉందని తెలిపారు. సవరించిన ప్రతిపాదనల ప్రకారం ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టే విషయాన్ని పరిగణించాలని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రిని కోరారు. హైదరాబాద్‌లోని మూసీ రివర్ ఫ్రంట్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేయాలని నిర్ణయించామని, అమ్యూజ్‌మెంట్ పార్కులు, వాటర్ ఫాల్స్, చిల్డ్రన్స్ వాటర్ స్పోర్ట్స్, బిజినెస్ ఏరియా, దుకాణ సముదాయాలతో బహుళ విధాలా ఉపయోగపడేలా చేయాలనుకుంటున్నట్లు కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రికి వివరించారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం సహకారం అవసరమని, అవసరమైన మద్దతు ఇవ్వాలని కేంద్రమంత్రి పురీని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వాటిని ఇచ్చేందుకు అనుమతి ఇవ్వాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. తెలంగాణకు ఇళ్లు మంజూరు చేయడంతో పాటు ఇవ్వాల్సిన బ్యాలెన్సు నిధులు విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

### పాలమూరు-రంగారెడ్డికి జాతీయ ప్రాజెక్టు హోదా కల్పించండి

పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ ప్రాజెక్టు హోదా కల్పించాలని జల్ శక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజప్తి చేశారు. జల్‌శక్తి మంత్రి షెకావత్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి గురువారం సాయంత్రం కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖ మంత్రి పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు ప్రాధాన్యతను కేంద్ర మంత్రికి వివరించారు. కరవు, ఫ్లోరైడ్ పీడిత జిల్లాలైన నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, వికారాబాద్, నారాయణపేట, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో 12.30 లక్షల ఎకరాలకు పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల నుంచి సాగు నీరు ఇవ్వాల్సి ఉందని తెలిపారు. ఈ ప్రాజెక్టు నుంచి ఆరు జిల్లాల పరిధిలోని 1226 గ్రామాలతో పాటు హైదరాబాద్ మహా నగరానికి తాగు నీరు సరఫరా చేయాల్సి ఉందన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటికే పలు అనుమతులు తీసుకున్నా ఇంకా హైడ్రాలజీ, ఇరిగేషన్ ప్లానింగ్, అంచనా వ్యయం, బీసీ రేషియో, అంతరాష్ట్ర అంశాలు కేంద్ర జల సంఘం పరిశీలనలో ఉన్నాయని, వాటికి వెంటనే ఆమోదం తెలపాలని కోరారు. ప్రాజెక్టు ప్రాధాన్యం దృష్ట్యా పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వాలని జల్‌శక్తి మంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కోరారు.

### కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు - ఉత్తమ్ కుమార్‌రెడ్డి

పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతలకు అదనపు నిధుల కేటాయింపునకు జల్‌శక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించారని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. జల్ శక్తి మంత్రిని కలిసిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తాము పాలమూరు–రంగారెడ్డికి జాతీయ ప్రాజెక్టు హోదా కల్పించాలని జల్‌శక్తి మంత్రిని కోరామని తెలిపారు. 2014 తర్వాత కేంద్ర ప్రభుత్వం ఏ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించలేదని, ఈ విధానం ప్రస్తుతం అమలులో లేదని జల్‌శక్తి మంత్రి తెలిపారన్నారు. అయితే పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు ప్రాధాన్యం దృష్ట్యా ఆ ప్రాజెక్టుకు తమ శాఖ పరిధిలోని మరో పథకం కింద 60 శాతం నిధులు కేటాయిస్తామని జల్‌శక్తి మంత్రి హామీ ఇచ్చారని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

# భాగ్యనగరంలో సొంతింటికి పెరిగిన డిమాండ్

మెట్రోపాలిటన్ రీజియన్, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా, పుణె, అహ్మదాబాద్‌లో గత ఏడాది జరిగిన ఇళ్ల క్రయవిక్రయాలపై ఒక రిపోర్ట్ రిలీజ్ చేసింది. మొత్తంగా చూస్తే, 2023లో ఇళ్లకు గిరాకీ పెరిగినా, బాగా డబ్బున్న వాళ్లు కొనే లగ్జరీ హౌస్‌లకే ఆ డిమాండ్ పరిమితమైంది. మధ్య తరగతి ప్రజలు కొనగలిగే రూ.50 లక్షల లోపు ధర కలిగిన ఇళ్ల విక్రయాలు భారీగా తగ్గాయి.

### సామాన్యుడికి సొంతింటి కల దూరం

నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక ప్రకారం, రూ.50 లక్షల లోపు ధర ఉన్న ఇళ్లు/ఫ్లాట్లు 2022లో 1,17,131 యూనిట్ల అమ్ముడయితే, 2023లో 16% క్షీణించి 97,983 యూనిట్లకు పడిపోయాయి. 2023లో గృహ రుణ వడ్డీ రేట్లు పెరగడం, ప్రాపర్టీ ధరలు పెరగడం, కొనుగోలుదార్ల మీద కరోనా ప్రభావం కారణంగా రూ.50 లక్షల కంటే తక్కువ విలువైన ఇళ్ల విభాగంలో డిమాండ్ బాగా తగ్గిందని నైట్ ఫ్రాంక్ ఇండియా వెల్లడించింది. ఈ సెగ్మెంట్‌లో ఇళ్ల సరఫరా 20% తగ్గడం కూడా ప్రభావం చూపింది. దీంతో, అఫర్డబుల్ హౌసింగ్ సెగ్మెంట్ వాటా, మొత్తం ఇళ్ల విక్రయాల్లో 30%కు పరిమితమైంది, 2022లో ఇది 37%గా ఉంది. 2018లో మొత్తం ఇళ్ల అమ్మకాల్లో అఫర్డబుల్ హౌసింగ్ సెగ్మెంట్ వాటా 54%గా ఉంది. బెంగళూరులో, రూ.50 లక్షల లోపు సెగ్మెంట్ ఇళ్లకు డిమాండ్ 46% తగ్గింది. ఈ విభాగంలో, 2022లో, 15,205 హౌసింగ్ యూనిట్లు విక్రయించగా, 2023లో 8,141 యూనిట్లకు తగ్గాయి. ఢిల్లీ–ఎన్సీఆర్ లో డిమాండ్ 44% తగ్గింది. ఇక్కడ, 2022లో 13,290 యూనిట్లు విక్రయించగా, 2023లో 7,487 యూనిట్లు మాత్రమే రిజిస్టర్ అయ్యాయి. ముంబైలో, 2022లో 41,595 అఫర్డబుల్ హౌసింగ్ యూనిట్లు విక్రయిస్తే, 2023లో ఇది 39,093 యూనిట్లకు పడిపోయింది.

### 10 సంవత్సరాల రికార్డు బద్దలు

నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక ప్రకారం, 2023లో, అన్ని విభాగాల్లో మొత్తం అమ్మకాలు 10 సంవత్సరాల రికార్డును బద్దలు కొట్టాయి.

దశాబ్ద గరిష్టానికి చేరాయి. ముంబైలో అత్యధిక రెసిడెన్షియల్ సేల్స్ కనిపించాయి. అక్కడ ఇళ్ల అమ్మకాలు 2% పెరిగి 86,871 యూనిట్లకు చేరుకున్నాయి, 2022లో 85,169 యూనిట్లుగా ఉంది. బెంగళరులో సేల్స్ 2022లోని 53,363 నుంచి 2023లో 54,046కు చేరాయి, 1% వృద్ధిని నమోదు చేశాయి. దిల్లీ–ఎన్సీఆర్‌లో అమ్మకాలు 3% పెరిగి 60,002 యూనిట్లకు చేరాయి, గత ఏడాది 58,460 యూనిట్లుగా ఉన్నాయి. వీటికి భిన్నంగా.. కోల్‌కతాలో 16%, అహ్మదాబాద్‌లో 15%, పుణెలో 13% శాతం సేల్స్ పెరిగాయి. చెన్నైలో 5% గ్రోత్ నమోదైంది. హైదరాబాద్‌లో గతేడాది ఇళ్ల విక్రయాలు 6% పెరిగాయని నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక తెలిపింది. 2022లో మొత్తం 31,406 ఇళ్లు/ఫ్లాట్లు విక్రయమవగా, 2023లో ఈ సంఖ్య 32,880కు చేరింది. గత ఏడాది, ప్రాపర్టీ డెవలపర్లు, మొత్తం 8 ప్రధాన నగరాల్లో 3,50,746 కొత్త హౌసింగ్ యూనిట్లను ప్రారంభించారు, ఇది 2022 కంటే 7% ఎక్కువ.

## నేడు విడుదల కానున్న


# భీమా టీజర్




టాలీవుడ్ మాచో స్టార్ గోపీచంద్ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం 'భీమా'. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాకు కన్నడ దర్శకుడు ఏ హర్ష దర్శకత్వం వహిస్తుండగా.. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి మోషన్ పోస్టర్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేయగా.. అభిమానుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. రీసెంట్‌గా ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ అప్‌డేట్ ఇచ్చిన విషయం తెలిసిందే. భీమా టీజర్‌ను ఈ నెల 5న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. తాజాగా ఈ టీజర్ టైంను కూడా చిత్రబృందం ప్రకటించింది. రేపు మధ్యాహ్నం 1.11 గంటలకు టీజర్‌ను వదలనున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. ఈ సినిమాలో గోపీచంద్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తుండగా.. శ్రీసత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. 'సలార్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నాడు.

## పవర్‌ఫుల్ పోలీసాఫీసర్

# పాత్రలో కాజల్



స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'సత్యభామ'. ఇందులో కాజల్ అగర్వాల్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్కా సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్‌ప్లే అందించారు. సుమన్ చిక్కాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి తాజాగా మేకర్స్ అప్డేట్ ఇచ్చారు. నవంబర్, డిసెంబర్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుందీ సినిమా. ఈ సినిమాకు సంబంధించిన భారీ షెడ్యూల్‌ను కంప్లీట్ చేసినట్లుగా మేకర్స్ తెలిపారు. 35 రోజుల పాటు సాగిన ఈ షెడ్యూల్‌తో సినిమా చిత్రీకరణ 90శాతం పూర్తయ్యింది. ఈ షెడ్యూల్‌లో హ్యూజ్ యాక్షన్ సీన్స్‌ను కాజల్ అగర్వాల్‌పై ÷ట్ మాస్టర్ సుబ్బు చిత్రీకరించినట్లుగా మేకర్స్ ప్రకటించారు. కాజల్ గతంలో ఎప్పుడూ కనిపించని యాక్షన్ మోడ్‌లో ఈ 'సత్యభామ'లో కనిపించబోతోంది. కాజల్ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఎంతో శ్రమించి ఈ యాక్షన్ సీక్వెన్సులు కంప్లీట్ చేసిందని.. సినిమాలో ఈ పోరాట ఘట్టాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని టీమ్ నమ్ముతోంది. ఇక ఈ సినిమా బ్యాలెన్స్ షూటింగ్ కంప్లీట్ చేసి త్వరలోనే ప్రమోషన్స్‌ను, అలాగే విడుదల తేదీని ప్రకటిస్తామని నిర్మాతలు తెలిపారు.

## గుంటూరు కారంలో

# మీనాక్షి లుక్ విడుదల

'గుంటూరు కారం'లో ఇద్దరు హీరోయిన్లు ఉన్నారు. అయితే... ఇప్పటి వరకు శ్రీ లీల మాత్రమే హైలైట్ అవుతూ వచ్చారు. 'కుర్చీ మడతపెట్టి...' పాట ముందు వచ్చిన 'ఓ మై బేబీ'లో గానీ సూపర్ స్టార్ మహేష్ బాబుతో పాటు ఆమె స్టెప్పులు వేశారు. సినిమాలో శ్రీ లీలతో పాటు మరొక హీరోయిన్ కూడా ఉన్నారు. ఇవాళ ఆమె లుక్ విడుదల చేశారు. గుంటూరు కారం' సినిమాలో మహేష్ బాబు సరసన మరొక కథానాయికగా మీనాక్షి చౌదరి నటించారు. ఇవాళ ఆమె ఫస్ట్ లుక్ విడుదల చేశారు. రాజీ పాత్రలో ఆమె నటిస్తున్నట్లు తెలిపారు. రమణ పాత్రలో మహేష్ నటిస్తున్న సంగతి తెలిసిందే. రమణతో రాజీ అంటూ లుక్ విడుదల చేశారు. టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, శ్రీలీలా ప్రధాన పాత్రల్లో వస్తున్న తాజా చిత్రం గుంటూరు కారం టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన 'కుర్చీ మడతపెట్టి..' పాట పర్‌ఫెక్ట్ మాస్ నంబర్‌గా ఆకట్టుకుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ఈ సినిమాకు సంబంధించిన లేటెస్ట్ అప్‌డేట్‌ల కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ మీనాక్షి చౌదరి ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో మీనాక్షి చౌదరి లంగావోణీలో ఉండగా.. మహేష్ భుజంపై చేతులు వేసి క్యూట్ లుక్‌లో కనిపిస్తుంది.



## బెల్లంకొండ సినిమాలో

## పవర్‌ఫుల్ లేడీగా ప్రగ్యాజైస్వాల్

యువ నటుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రస్తుతం సాగర్ కె చంద్ర దర్శకత్వంలో ఓ యాక్షన్ సినిమా చేస్తున్నారు. ఈ చిత్రాన్ని రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మాతలుగా, తమ నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ మీద నిర్మిస్తున్నారు. నిన్న చిత్ర కథానాయకుడు బెల్లంకొండ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్ర నిర్వాహకులు ఈ సినిమా నుండి అతని లుక్ ను విడుదల చేశారు. అలాగే ఈ చిత్రానికి 'టైసన్ నాయుడు' ÷ాబనీనిఔజీతిటబీ అనే టైటిల్ కూడా పెట్టినట్టుగా అధికారికంగా చెప్పారు. ఇందులో బెల్లంకొండ శ్రీనివాస్‌ను పాత్ర బాక్సింగ్ ఎక్స్ పర్ట్, లెజెండ్ మైక్ టైసన్ అభిమానిగా పరిచయం చేసే గ్లింప్స్ ఆసక్తికరంగా వుంది. బెల్లంకొండ ఈ సినిమాలో ఒక పోలీసాఫీసరుగా నటిస్తున్నారు. అతనికి మైక్ టైసన్ అంటే ఇష్టం కాబట్టి, టైసన్ నాయుడు అని పేరు పెట్టుకున్నట్టుగా విడుదల చేసిన ప్రచార చిత్రం చూస్తే అర్థం అవుతోంది. అయితే ఈ సినిమాలో బెల్లంకొండ ఢీ కొట్టబోయేది ఒక పవర్ ఫుల్ లేడీని అని సమాచారం. దర్శకుడు సాగర్ చంద్ర ఈ సినిమాలో లేడీ విలన్ అయితే బాగుటుంది అని చాలామందిని అనుకొని, చివరికి ఆ నటిని పెట్టుకున్నట్టుగా ఒక సమాచారం. ఇంతకీ ఆమె ఎవరో అనుకుంటున్నారా, ఆమె మరెవరో కాదు ప్రగ్యా జైస్వాల్ అని తెలిసింది. ఇంతకు ముందు క్రిష్ జాగర్లమూడి సినిమా 'కంచె' సినిమాతో తెలుగు తెరకి పరిచయం అయ్యారు. ఆ తరువాత మరికొన్ని తెలుగు సినిమాలలో నటించారు, అందులో బెల్లంకొండ శ్రీనివాస్ నటించిన 'జయ జానకి నాయకా' సినిమాలో కూడా నటించారు. ఆమధ్య విడుదలైన బాలకృష్ణ సినిమా 'అఖండ' లో కథానాయకురాలిగా నటించారు ప్రగ్యా జైస్వాల్.ఆమె తనకి నచ్చిన పాత్రలనే చేస్తూ కొన్ని సినిమాలు మాత్రమే ఒప్పుకుంటున్నారు. ఇప్పుడు ఈ 'టైసన్ నాయుడు' లో ఆమె విలన్ పాత్ర చేస్తున్నట్టుగా తెలిసింది. ఈమె కన్నా ముందు చాలామందిని అనుకున్నా, కొత్తగా ఉండాలని చెప్పి ప్రగ్యా జైస్వాల్ ని ఇందులో తీసుకున్నట్టుగా తెలిసింది. ఈ సినిమా షూటింగ్ కూడా జరుగుతోంది. ఈ సినిమాకి భీమ్స్ సిసిరోలియో నేపథ్య సంగీతం సమకూరుస్తున్నారు.

# హనుమాన్ ప్రీ రిలీజ్ వేడుకలకు అంజనీపుత్రుడు




జాంబిరెడ్డి ఫేమ్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'హనుమాన్' భారతీయ ఇతిహాసాల్లోని హనుమంతుని కథ స్ఫూర్తితో ఇండియన్ తొలి ఒరిజినల్ సూపర్‌హీరో మూవీగా ఈ చిత్రం రానుంది. తేజ సజ్జా ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. కె.నిరంజన్ రెడ్డి నిర్మాత. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. ఇక తెలుగు, తమిళంతో పాటు దాదాపు 12 భాషల్లో ఈ సినిమాను గ్రాండ్ లెవల్లో రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో టాలీవుడ్‌లో పెద్ద ఎత్తున ప్రీ రిలీజ్ వేడుకను ఎ÷-లాన్ చేశారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన టీజర్, ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌లకు ఊహించని స్థాయిలో రెస్పాన్స్ వచ్చింది. దాంతో ప్రీ రిలీజ్ వేడుకను కూడా అదే స్థాయిలో ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. దానికోసం హైదరాబాద్ మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ హాల్‌ను ఎంచుకున్నారు. ఈ నెల7న మెగా ప్రీ-రిలీజ్ ఉత్సవ్ పేరిట ఈ వేడుక జరుగనుండగా.. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా రాబోతున్నాడు. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియాలో అధికారికంగా వెల్లడిస్తూ.. కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు.

## రవితేజ ఈగిల్ విడుదల

# వాయిదా పడిందా?




మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా చిత్రం ఈగల్ సంక్రాంతి బరినుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. కార్తీక్ ఘట్టమనేని ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ఈ మూవీలో అనుపమపరమేశ్వరన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. కావ్య థాపర్ మరో కీలక పాత్రలో నటిస్తోంది. సంక్రాతి కానుకగా ఈ సినిమాను జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ఈ సినిమాకు సంబంధించిన లేటెస్ట్ అప్‌డేట్‌ల కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈగల్ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఈగల్ సినిమాకు సెన్సార్ బోర్డ్ యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. ఇక ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ ఒక్క కట్ కూడా చెప్పకపోవడం విశేషం. అయితే ఈ సినిమా వాయిదా పడనున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఈ విషయమే సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇప్పటికే సంక్రాంతికి బాక్సాఫీసు వద్ద మహేష్ బాబు 'గుంటూరు కారం', వెంకటేష్ 'సైంధవ్' సినిమాలు థియేటర్‌లు బుక్ చేసుకోగా.. ఉన్న కొన్ని థియేటర్‌లను 'హనుమాన్' దక్కించుకున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ఈగల్ విడుదల అవ్వడం ఆ మూవీకి పెద్ద మైనస్ అవుతుందని.. దీనిని వాయిదా వేసుకోవడమే బెటర్ అని నిర్ణయించినట్లు చెపుతున్నారు.

# జిహెచ్ఎంసికి తగ్గిన ఆదాయం

## అధికారులకు పెరిగిన అక్రమ ఆదాయం

- 2023లో భవన నిర్మాణ అనుమతుల ఆదాయం 870 కోట్లు
- 2022 లో1056 కోట్ల ఆదాయం
- అధికారుల, సిబ్బంది అవినీతిని కట్టడి చేయడంలో విజిలెన్స్ విభాగం విఫలం
- ఉన్నంత అధికారులకు కమిషనర్ కు ఫిర్యాదులు చేసిన పట్టించుకోని వైనం

**( తేజ వ్యాసు బెస్త- ప్రశ్న న్యూస్ బ్యూరో)**






అధికారుల అవినీతి వాళ్లను కోటీశ్వరులు చేస్తోంది. సొంత సంస్థకే కన్నెం పెడుతూ అవినీతి అక్రమాలే తమ డ్యూటీ గా చిత్తశుద్ధితో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ అధికారులు తమ విధులను చాలా బాగా అవినీతిమయంగా చేయడం వల్ల జిహెచ్ఎంసి కి భవన నిర్మాణ అనుమతుల ఆదాయం భారీగా తగ్గి టౌన్ ప్లానింగ్ అధికారుల ఆదాయం భారీగా పెరిగిందన్న చర్చ జరుగుతోంది. ఈ తతంగం అంత జిహెచ్ఎంసి కమిషనర్, విజిలెన్స్ డైరెక్టర్ నిర్లక్ష్యం వల్లే జరుగుతోందని నగరవాసులు ఆరోపిస్తున్నారు. ఒక ఐఏఎస్ ఒక ఐపీఎస్ అధికారులు ప్రాతినిధ్యం వహిస్తున్న జిహెచ్ఎంసి లో అవినీతిని మాత్రం కట్టడి చేయడంలో వీళ్లు పూర్తిగా విఫలం చెందారని ఇలాంటి అధికారుల వల్ల ప్రభుత్వానికి నష్టమే తప్ప ఎలాంటి లాభం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 30 సర్కిల్ లలో టౌన్ ప్లానింగ్ ఏసీపీలు, డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని అనేక ఫిర్యాదులు వచ్చిన పత్రికలో కథనాలు వచ్చిన చర్యలు తీసుకునే దిక్కుమొక్కు లేకపోవడంతో అవినీతి అక్రమాలు భారీగా పెరిగాయి.

### టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బందికి కోట్ల సంపాదన..

గత పది సంవత్సరాల నుండి మున్సిపల్ శాఖ టౌన్ ప్లానింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది అక్రమ సొమ్ము వెయ్యి శాతం కంటే ఎక్కువనే పెరిగిందని విశ్లేషకులు సూచిస్తున్నారు. కొంతమంది టౌన్ ప్లానింగ్ ఏసీపీలు వంద కోట్ల కు పైబడి ఉన్నారని ఇప్పటికి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇంత అవినీతి పెరగడానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలే కారణమని అక్రమ నిర్మాణాలలో ఒక్కొక్క అధికారి కోట్లలో సంపాదించారంటే అతిశయోక్తి కాదు. చివరికి ప్రభుత్వ స్థలాలకు, పార్కుల కబ్జాదారులకు కూడా అనుమతులు ఇచ్చిన ఘనత టౌన్ ప్లానింగ్ అధికారులదే మరి ఇంతలా అవినీతి అక్రమాలు చేస్తే కోట్లు సంపాదించకుంటే ఏం సంపాదిస్తారు. అక్రమ ఫంక్షన్ హాల్ లు, కన్వెన్షన్ హాల్ లు నగరంలో కోకోలు వీటికి అసలు అనుమతులు లేవు పూర్తిగా టౌన్ ప్లానింగ్ అధికారులకు లక్షల అవినీతి సొమ్ము అంటగట్టి నిర్మించినవి వీళ్లలో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర కూడా కీలకమే అందుకోసమే కార్పొరేటర్లు కూడా ఫార్చునర్ కార్లు మెంటన్ చేశారు, చేస్తున్నారు.

### భారీగా అవినీతికి పాల్పడుతున్న టౌన్ ప్లానింగ్ ఏసీపీలు..

గత మాజీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ విధానాలు మున్సిపల్ శాఖ ను పూర్తిగా భ్రష్టు పట్టించాయని అవినీతిని భారీగా పెంచి పోషించారన్న ఆరోపణలు ఉన్నాయి. టీఎస్ బిపాస్ చట్టం దొంగలకు ఇంటి తాళాలు ఇచ్చిందన్న చందసంగ మారి అక్రమాలను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. గత పాలకులు అవినీతి అక్రమాలను కట్టడి చేయడంలో

నూటికి 1000% విఫలం చెందారు అందుకోసమే గ్రేటర్ హైదరాబాద్ నగరంలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాల కబ్జాలు, అంత అవినీతిమయమే ఫిర్యాదులు ఇస్తే చర్యలు తీసుకునే నాధుడే లేకుండా పోయాడు అందుకోసమే గత పది సంవత్సరాల నుండి ప్రభుత్వానికి భారీగా ఆదాయం గండిపడిందని విశ్లేషకులు ఆరోపిస్తున్నారు.

### మున్సిపల్ శాఖ ప్రక్షాళన జరిగే నా.?

బీఆర్ఎస్ ప్రభుత్వంలో మున్సిపల్ శాఖ పూర్తిగా అవినీతి మయనికి మారుపేరుగా మారింది. రెండుసార్లు మంత్రిగా కేటీఆర్ ఉండడంతో మున్సిపల్ శాఖను పట్టించుకున్న దాఖలాలు లేవు, పత్రికలో అధికారుల అవినీతిపై మాజీ మంత్రి స్పందించిన సందర్భాలు అసలే లేవు. ఉన్నత అధికారులు మంత్రులు పట్టించుకోకుంటే అవినీతి పెరగకుండా ఇంకేం జరుగుతుంది. ఇప్పుడు మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధీనంలో ఉండడంతో అధికారులు ఎవరు అసలు పట్టించుకోవడం లేదు. గత ప్రభుత్వ అవినీతి ఇప్పటికీ మున్సిపల్ శాఖలో కొనసాగుతూనే ఉంది. ఎన్ని ఫిర్యాదులు వచ్చిన అధికారులు చర్యలు తీసుకునే పద్ధతి ఎప్పుడో మర్చిపోయారు. మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖను ప్రక్షాళన చేస్తారో లేక గత పాలకుల వలె వదిలేస్తారు వేచి చూడాలి.

### విజిలెన్స్ విభాగం దండగనా.?


జిహెచ్ఎంసి లో విజిలెన్స్ విభాగం ఉంది దండగని ప్రజల ఆరోపణ. విజిలెన్స్ అధికారులు ఉండి కూడా జిహెచ్ఎంసి లో అవినీతి అక్రమాలను కట్టడి చేయలేనప్పుడు విజిలెన్స్ విభాగం ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జిహెచ్ఎంసి నుండి విజిలెన్స్ విభాగాన్ని పూర్తిగా తొలగించాలని వాళ్లకు ప్రజలు టాక్స్ రూపంలో చెల్లించే జీతాలు వృధా అని విజిలెన్స్ అధికారులు చర్యలు తీసుకోవడం మానేసి అవినీతి అధికారులతో చేతులు కలిపి అవినీతి అక్రమాలను మరింత ప్రోత్సహించారన్న ఆరోపణలు ఉన్నాయి.

# తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్లో అవినీతి దందా

- లంచాలకు మరిగిన అధికారులు, సిబ్బంది
- లంచాలు తీసుకొని పనిచేయని వైనం
- ఫార్మసిస్టను మానసికంగా ఆర్థికంగా వేధిస్తున్న సిబ్బంది
- రెన్యువల్ పేరుతో డబ్బులు దండుకోవడమే
- నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్నరన్న ఆరోపణలు

**(ఆర్ కె- ప్రశ్న న్యూస్ బ్యూరో)**

రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్లో అవినీతి అక్రమాలు జోరుగా సాగుతున్నాయి. లంచాలు లేనిదే ఇక్కడ ఏ పని జరగదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంత మంది అధికారులు సిబ్బంది ఏకమై పచ్చ నోటు కనిపిస్తే కానీ పనులు చేయడం లేదు. అందులో భాగంగా కొత్తగూడెంకు చెందిన ఓ మహిళ ఫార్మసిస్ట్ సర్టిఫికేట్ రెన్యువల్ కోసం హైదరాబాద్ లోని వెంగల్ రావు నగర్ లో వున్న తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ కార్యాలయానికి 23 డిసెంబర్ 2022 న కొత్తగూడెం నుండి వచ్చిఫార్మసీ కౌన్సిల్ లోని సిబ్బందిని ఫార్మసిస్ట్ సర్టిఫికేట్ రెన్యువల్ గురించి అడిగితే ఇప్పుడు చెయ్యం తర్వాత రండి అని చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే ఫార్మసిస్టుల పరిస్థితి తెలుసుకొని వెంటనే రెన్యువల్ చేయకుండా రేపు రండి తర్వాత రండి అంటూ కాలయాపన చేసి లంచాలు దండుకోవడమే ఓ డ్యూటీ గా చేసుకోవడం జరిగిందన్నారు. మామూళ్ల కోసము ఫార్మసీ కౌన్సిల్ కార్యాలయం బయట ఉన్న జిరాక్స్ సెంటర్ కు వెళ్ళమని చెప్పారు. బయట ఉన్న జిరాక్స్ సెంటర్ కు వెళ్లి అడిగితే, ఫార్మసీ కౌన్సిల్ లో పనిచేసే సిబ్బంది నగేష్, గోపి సెల్ నంబర్లు ఇచ్చి వాళ్లకు ఫోన్ మాట్లాడమని చెప్పడంతో నగేష్ సెల్ నంబర్ కు కాల్ చేసి ఆయనకు ఫార్మసిస్ట్ సర్టిఫికేట్ రెన్యువల్ గురించి చెప్పరు. నగేష్ యస్ ఆర్ నగర్ లోని జ్యోతి అనే స్టాంప్ వెండర్ వద్ద అఫిడవిట్ చేయించమన్నారు. అక్కడ వెళ్లి అఫిడవిట్ 200కు చేశారు.తర్వాత ఫార్మసీ కౌన్సిల్ కు వెళ్ళగ అక్కడ కార్యాలయం ముందు బయట కూర్చున్న ఓ మహిళ కాండిడేట్ వెరిఫికేషన్ సర్టిఫికేట్ పై గెజిటెడ్ అధికారుల సంతకం చేయించాలని రూ.500 లు తీసుకొని సంతకం చేయించిందనితర్వాత ఫార్మసీ కౌన్సిల్ లో పనిచేసే సిబ్బంది నగేష్ కు కాల్ చేశారు, రెస్పాండ్ కాలేదు. తర్వాత ఫార్మసీ కౌన్సిల్ లో పనిచేసే సిబ్బంది గోపికి కాల్ చేశానని ఆయనకు జరిగిన విషయం చెప్పడంతో గోపి, నగేష్ కి చెబుతానని చెప్పారు. తర్వాత నగేష్ రెస్పాండ్ అయి అన్ని డాక్యుమెంట్స్ తన వాట్సప్ నంబర్ కు పంపమని తెలిపారు. డాక్యుమెంట్స్ అన్ని నగేష్ వాట్సప్ నంబర్ కు పంపిన తర్వాత ఆయన రూ.4000 తన వాట్సప్ నంబర్ కు 9505986684 పంపమన్నరు. అన్ని డబ్బులు పంపడం కష్టం అని నాకు ఉద్యోగం లేదు, బీద కుటుంబం, చిన్న పిల్లలు ఉన్నారని ఫార్మసిస్ట్ చెప్పడంతో చివరికి రూ.2000 పంపమన్నరు. రూ.2000 కు కూడా కష్టంగా ఉండే అందువల్ల 18 జూన్ 2023 న, రూ.2000 నగేష్ (నాగేశ్వర రావు)వాట్సప్ నంబర్ కు 9505986684 పంపానని ఫార్మసిస్ట్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటి వరకు అంటే దాదాపు సంవత్సర కాలం నుండి ఫార్మసిస్ట్ సర్టిఫికేట్ రెన్యువల్ కాలేదని ఫార్మసీ కౌన్సిల్ లో పనిచేసే సిబ్బంది నగేష్ కు కాల్ చేస్తే రెస్పాండ్ కవటలేదని గోపి కీ కాల్ చేస్తే రెస్పాండ్ కవటలేదని ఇదంతా అధికారులకు కనుసైగల్లో జరుగుతుందని ఆరోపించారు.




### ఫార్మసీ కౌన్సిల్ లో పనిచేసే సిబ్బంది గోపి వాళ్ళ అల్లుడు

నగేష్ అని ఈ మధ్యనే తెలిసిందన్నారు. వీళ్లిద్దరూ కలిసే ఈ విధంగ మోసం చేస్తూ ఫార్మసిస్టు లను మానసికంగా, లంచాల పరంగా వేధిస్తున్నారని దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.అంతేకాకుండా గోపి అనే అతను ఫార్మసీ కౌన్సిల్ లో ఫేక్ ఫార్మసీ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్స్ తయారీ లో కూడా ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయని ఆయనపై పూర్తి విచారణ చేయించాలన్నారు.ఫార్మసిస్ట్ సర్టిఫికేట్ రెన్యువల్ లేక పోవటం వల్ల నేను ఉద్యోగాన్ని పొంద లేక పోతున్నానని నేనొక సామాన్య మహిళా ఫార్మసిస్ట్ ను ఇలాంటి వారిని ఎంతోమందిని కూడా దోచుకోవడం బాధగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇతర ఫార్మసిస్ట్ లకు ఈ దుస్థితి రాకుండ వుండాలంటే దీనంతటికి కారణమైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని బాధిత ఫార్మసిస్ట్ కోరారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి తమ కనుసైకిల్లో జరుగుతున్న ఇలాంటి అవినీతి అక్రమాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ మంత్రి స్పందించి దీనిపై ఏసీబీ విచారణ చేపించి అవినీతికి పాల్పడుతున్న అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# నిర్లక్ష్యం నీడలో చిన్నారి మృతి




**తార్నాక (ప్రశ్న న్యూస్)** నిర్లక్ష్య నీడలో ఓ పాల బుగ్గల చిన్నారి స్కూల్ బస్సు కింద పడి మరణించిన ఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కేరళ రాష్ట్రానికి చెందిన మిథున్ గత ఆరేళ్లుగా కుటుంబంతో సహా హబ్సిగూడలో ఉంటున్నారు. భార్యాభర్తలు ఇద్దరూ సాఫ్ట్వేర్ ఉద్యోగులు, వారికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు సమీపంలోని జాన్సన్ గ్రామర్ స్కూల్లో ఒకటవ తరగతి చదువుతున్నాడు. కుమారుడిని గురువారం ఉదయం బస్సెక్కించేందుకు మితున్ వచ్చి, తాము వారం పాటు స్వగ్రామానికి వెళ్తున్నామని, తన కుమారుడి కోసం రావాల్సిన అవసరం లేదని డ్రైవర్కు చెప్పారు. ఈ క్రమంలోనే కేర్ టేకర్ దగ్గర ఉన్న కూతురు జన్వాన (ఒక సంవత్సరం ఏడు నెలలు) ఆకస్మాత్తుగా రోడ్డుపైన వచ్చి బస్సు ముందు భాగం దగ్గర నిల్చుంది. అది గమనించని డ్రైవర్ మహమ్మద్ ఇంతియాజ్ (40) బస్సును ముందుకు పోనీయడంతో చిన్నారి బస్సు ముందు టైర్ తగిలి, వెనక టైర్ కింద పడిపోయింది. వెనక టైర్ చిన్నారిపై నుంచి వెళ్లగా అక్కడికక్కడే చిన్నారి మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాల ముందు ఆందోళన చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

# ప్రాణాల కోసం పోరాడుతున్న చిన్నారి సందిరి అనన్య గంగపుత్ర

- ఉచితవైద్యం అందించాలని సీఎం, ఆరోగ్య శాఖ, స్థానిక ఎమ్మెల్యేకి అభ్యర్థన
- రూ.25 లక్షలు ఖర్చు అవుతుందంటున్న ఆస్పత్రి వైద్య బృందం
- దాతలు సహకరించాలని కోరుతున్న తల్లిదండ్రులు
- ఆర్థిక సహాయం అందించాలని ఫోన్ పే 90000, 76607 అభ్యర్థన
- కిమ్స్ ఆస్పత్రిలో వైద్య చికిత్సలు అందుకుంటున్న బాలిక



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కుమ్మరిగూడకు చెందిన ఆరేళ్ల చిన్నారి అనన్య గంగపుత్ర అనుకోని అనారోగ్య సమస్యలతో ఆస్పత్రి పాలైంది. ఈ మేరకు బాధితురాలికి పచ్చకామెర్లు(పస్కలు) అయ్యాయని, ఫలితంగా లివర్ కాస్త దెబ్బతిందని వైద్యులు ధ్రువీకరించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో వైద్య ఖరీదుగా మారుతుందని వైద్యులు అంటున్నారు. రోజూ బడికెళ్తూ, ఇంటి ముందు ఆడుకునే ఆరేళ్ల చిన్నారి కిమ్స్'లో చేరడంతో కుమ్మరిగూడలోని బస్తీ వాసులు ఆందోళన చెందుతున్నారు. పాప త్వరగా ఆరోగ్యంగా ఇళ్లు చేరాలని కోరుకుంటున్నారు.




### రూ.25 లక్షలు నెనెక్కడ తేగలను..

వ్యాధి ముదిరి బ్రెయిన్ వరకు చేరకుండా చికిత్సలు అందిస్తున్నామని, ఇందుకు పూర్థిస్థాయి వైద్య ఖర్చుల నిమిత్తం దాదాపు రూ.25 లక్షలు ఖర్చు అవుతుందని కిమ్స్ ఆస్పత్రి వర్గాలు లేఖ ద్వారా స్పష్టం చేసినట్లు బాధిత తండ్రి సందిరి రాజ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు.

### సీఎం గారూ, నా కుమార్తెను ఆదుకోండి : రాజ్ కుమార్


తన నెల జీతం రూ.20 వేలు అని, అంత భారీ మొత్తంలో డబ్బు తాను ఎక్కడ్నుంచి తేగలనని రాజ్ కుమార్ ఆవేదన చెందుతున్నారు. ఎలాగైనా తన కుమార్తెను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు స్థానిక ఎమ్మెల్యే పద్మారావు గౌడ్'లకు విజ్ఞప్తి చేస్తున్నారు.

### ఎలాగైనా అనన్యను ప్రభుత్వమే రక్షించాలి..

ఎంతో అల్లారుముద్దుగా తన కుమార్తెను పెంచుకున్నామని, తనకు లివర్ వంటి పెద్ద ఆరోగ్య సమస్యలు వస్తాయని కలలో కూడా ఊహించలేదని వాపోయారు. ఎలాగైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులే తమ కూతురును రక్షించాలని కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ప్రస్తుతం మందులకు సైతం డబ్బులు లేవని, దాతలు ఎవరైనా ముందుకువస్తే 90000, 76607 నెంబర్'కు ఫోన్ పే చేయాలని కోరుతున్నారు.

# దేశంలో విస్తరిస్తున్న కరోనా కొత్త కేసులు

- 24 గంటల వ్యవధిలో 760 కొత్త కేసులు నమోదు



**న్యూఢిల్లీ(ప్రశ్న న్యూస్) :** దేశంలో కరోనా వైరస్ కొత్త వేరియంట్ జేఎన్.1 కేసులు పెరుగుతూనే ఉన్నాయి. తాజాగా ఈ తరహా కేసులు 12 రాష్ట్రాలకు పాకాయి. జనవరి 3వ తేదీ వరకూ దేశంలో జేఎన్.1 కేసులు 541కి పెరిగాయి. ఈ మేరకు సంబంధిత వర్గాలు గురువారం వెల్లడించాయి. మరోవైపు దేశంలో కరోనా వైరస్ కేసులు కూడా భారీగానే పెరుగుతున్నాయి. గత 24 గంటల వ్యవధిలో 760 కొత్త కేసులు బయటపడినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. తాజా కేసులతో కలిపి దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 4,423కి చేరింది. ఇక నిన్న ఒక్కరోజే 775 మంది వైరస్ నుంచి కోలుకున్నారు. దీంతో ఇప్పటి వరకూ కోలుకున్న వారి సంఖ్య 4.44 కోట్లకు చేరింది. నిన్న ఒక్కరోజే రెండు మరణాలు నమోదయ్యారు. కేరళలో ఒకరు, కర్ణాటకలో ఒకరు మహమ్మారి కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో దేశవ్యాప్తంగా కొవిడ్ మరణాల సంఖ్య 5,33,373కి ఎగబాకింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588